



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 24 జనవరి 2026 పేజీలు 15




## నోటిఫికేషన్ రాకముందే...

# ప్రచారం షురూ...!

- వార్డుల్లో టికెట్ నాకే అంటూ ఆశావహుల విస్తృత ప్రచారం
- చేవెళ్ల మున్సిపాలిటీలో 16, 18 వార్డు అభ్యర్థుల హోరు జోరు
- ఇంటింటికి వెళ్లి ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 23) : మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే ఆశావహులు వార్డుల్లో ప్రచారం షురూ చేశారు. ఈ సారి ఎలాగైనా గెలవాలని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇప్పటికే ఫైనల్ ఓటరు జాబితా, రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ మాకే ఇవ్వాలంటూ ప్రజాప్రతినిధులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనులను మొదలు పెట్టారు. మరో పక్క ప్రధాన పార్టీలో పోటీ చేసేందుకు తీవ్రంగా పోటీ నెలకొనగా ఒక్కో వార్డుకు నలుగురికి పైగా ఆశావహులు పార్టీట టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక వేళ పార్టీ నుంచి టికెట్ దక్కక పోతే ఇండిపెండెంట్‌గా బరిలో నిలచేందుకు సిద్ధం చే సుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గెలుపు గుర్రాలపై దృష్టి పెట్టగా ఆశావహులు మాత్రం ప్రచారంలో

మిగతా 3లో



## ఆపరేషన్ స్మైల్-12లో 106 మంది పిల్లలకు రక్షణ

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

7 లో





# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు చర్యలు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

3 లో

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మెతుకు ఆనంద్‌కు

# లీగల్ నోటీసులు

- రూ. 10 కోట్ల నష్టపరిహారం, 7 రోజులలో బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని నోటీసులు జారి





వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించారని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్‌కు లీగల్ నోటీసులు పంపారు. తనకు మానసికంగా క్షోభ పెట్టినం దుకు పది కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించడంతో పాటుగా వారం రోజుల్లో బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని లేకపోతే చట్టం ప్రకారం న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులు పేర్కొన్నారు. ఈ నోటులు శుక్రవా రం స్పీకర్ తన అడ్వకేట్

మిగతా 3లో

# వివాదాల్లో నజరీన్ గ్రామర్ హైస్కూల్

- రెండు వర్గాలుగా చీలిన బోర్డు సభ్యులు
- విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్పూర్ గ్రామంలో ఉన్న నజరీన్ గ్రామర్ హై స్కూల్ వివాదాల కేంద్రంగా మారింది. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల బోర్డు సభ్యులు రెండు వర్గాలుగా చీలిపోయి, పాఠశాలతో పాటు బీబీసీ ఆస్తులపై తమకే హక్కులున్నాయంటూ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. ఈ వివాదాల ప్రభావంతో పాఠశాల వాతావరణం పూర్తిగా కలతకు గురై, విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా రెండు వర్గాలుగా విడిపోయారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది ఉపాధ్యాయులు ఒక వర్గం బోర్డు సభ్యులకు అనుకూలంగా, మరికొంత మంది మరో వర్గానికి మద్దతుగా వ్యవహరిస్తుండటంతో పాఠశాలలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా, పాఠశాలకు వచ్చిన

మిగతా 3లో

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



3 లో

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

- ఎస్సీ గురుకులాల జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్, స్టేట్ ఆఫీసర్ నిర్మల
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల గడువును పొడిగింపు
- దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 25, రాత పరీక్ష వచ్చేనెల 22






రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 23) : గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకులాల జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్, స్టేట్ ఆఫీసర్ నిర్మల కోరారు. సాంఘీక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా, యాచారం మండలంలోని తాటిపర్తి, నందివనపర్తి గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎస్సీ గురుకులాల జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్, స్టేట్ ఆఫీసర్ నిర్మల, వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్ శ్రీరామ్ శ్రీనివాస్, లీలావతి, రామయ్య, నాగేశ్వరరావు, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల సైదులు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో గ్రామ్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఉన్న ఖాళీల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్‌లో 100రూపాయల ఫీజు చెల్లించి జనవరి 25వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 22న రాష్ట్ర వ్యాప్తంగా రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి కల్పించనున్నట్లు, వీటితో పాటు విద్యార్థులకు కావాల్సిన దుస్తువులు, బెడ్ షీట్లు, ట్రంక్ బాక్స్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ఉచితంగా అందజేయరనున్నట్లు చెప్పారు. సబ్బులు, నూనెలు కొనుక్కొవడం కోసం కాస్మొటిక్ చార్జీల పేరుతో ప్రతి విద్యార్థికి నెలకు 220 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి సర్పంచ్ ఝూన్సీ, ఉప సర్పంచ్ రమేష నంది వనపర్తి సర్పంచ్ విజయకుమార్, ఉప సర్పంచ్ శ్రీశైలం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు యాదయ్య, పాండు నాయక్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెర్కుపల్లిలో మద్యం అమ్మకాలను బంద్ చేయండి : చెర్కుపల్లి గ్రామస్థుల తీర్మానం



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 23): మండల పరిధిలోని చెర్కుపల్లిలో మద్యం అమ్మకాలను నిలిపివేయాలని గ్రామస్థులందరూ ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని చెర్కుపల్లిలో సర్పంచ్ మల్లని యాదయ్య ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, మందు బాబులు పనులకు వెళ్ల కుండా, మద్యం మత్తులో మునిగితెలుతున్నారని, దీని వల్ల కుటుంబాల్లో ప్రతి రోజు గోడవలు జరుగుతున్నాయని పలువురు గ్రామస్థులు సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని, ఇందుకోసం గ్రామంలోని బెల్టుషాపుల వారికి నోటీసులు అందజేశారు. ఇకనుంచి గ్రామంలో మద్యం అమ్మినవారికి 50వేలు జరిమాన విధించడం జరుగుతుందని, అలాగే మద్యం అమ్మకాల గురించి సమాచారం ఇచ్చిన వారికి 10వేలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని గ్రామ సభలో తీర్మాణం చేశారు. అలాగే గ్రామంలోని కల్లు దుకాణాన్ని కూడా మూసివేయాలని గ్రామస్థులు దుకాణ యాజమానికి నోటీసు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్‌కుమార్, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రేషన్ భవనాన్ని కూల్చివేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా వత్తాసు పలుకుతున్న అధికారులు








తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 23 ) జిల్లాలో ప్రభుత్వ భూములకే కాకుండా ప్రభుత్వం ప్రజా సౌకర్యాల కోసం నిర్మించిన భవనాలకు కనీస రక్షణ లేకుండా పోతోంది.ప్రభుత్వం మారినా ఆక్రమణలకు అడ్డుకట్ట పడడం లేదు.ప్రభుత్వ భూములకు, ప్రభుత్వ భవనాలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు మిన్నకుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.వివరాలోకి వెళితే తొర్రూర్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడలోని సర్కిల్ కార్యాలయంకు సమీపంలో సుమారు ముప్పై సంవత్సరాల నుండి రేషన్ షాప్ నిర్వహిస్తున్న భవనాన్ని బుధవారం సాయంత్రం కొంతమంది దుండగులు ఎలాంటి అనుమతులు లేకుండా పూర్తిగా నేలమట్టం చేశారు.వెంచర్ నిర్మాణం కోసం అడ్డుగా ఉందని బరితెగించి ఏకంగా ప్రభుత్వ భవనాన్ని కూల్చివేసిన విషయం తెలుసుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కూల్చివేత సంఘటన కళ్లారా చూసి కూడ దోషులపై కనీసం చర్యలు తీసుకోకుండా కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారు.ఎలాంటి అనుమతులు పొందకుండా ప్రభుత్వ భవనాన్ని కూల్చివేసిన ఘటన స్థలానికి చేరుకున్న డిప్యూటీ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు రెవిన్యూ అధికారులు దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నీతులు చెప్పి చేతులెత్తేశారు.స్థానిక డిప్యూటీ కమీషనర్ ను వివరణ అడగగా రెవిన్యూ అధికారులపై చెప్పడం, రెవిన్యూ అధికారులను వివరణ అడగగా కనీసం స్పందించకపోవడం అనేక విమర్శలకు తావిస్తోంది.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రభుత్వ భవనాన్ని కూల్చివేసి రెండు రోజులు గడుస్తున్నా నిందితులపై అధికారులు కనీసం చర్యలు తీసుకున్న పాపన పోలేదు.కనీసం పౌరసరఫరాల శాఖ అధికారులు కూడ చర్యలు తీసుకోకుండా మౌనం వహించడంలో ఆంతర్యామేమిటని స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జోనల్ కమీషనర్, జిల్లా కలెక్టరు స్పందించి తక్షణమే ప్రభుత్వ భవనాన్ని అక్రమంగా కూల్చివేసిన నిందుతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అపర భగీరథుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- పేదల పెన్నిధి ఎమ్మెల్యే శంకరన్న, సర్పంచ్ మౌనిక శశిధర్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:23): మండల పరిధిలోని జిల్లేడు గ్రామ పంచాయతీ కి మహిళా భవనం ప్రారంభోత్సవం. సర్పంచ్ మౌనిక శశిధర్ మాట్లాడుతూ మన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న చొరువతో మన గ్రామానికి గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ మహిళా భవనం మంజూరీ చేయలేదని అమే అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మన ఎమ్మెల్యే శంకరన్న కృషితో మన గ్రామానికి మహిళా భవనం మంజూరీ చేశాడని అమే కొనియాడారు. ఈ రోజు ఉదయం సర్పంచ్ మౌనిక శశిధర్, గ్రామ పెద్దలు మహిళలు అందరూ కలిసి గ్రామములో మహిళా భవనం భూమిపూజ చేశారు . ఈ కార్యక్రమంలో. గ్రామ మహిళా అధ్యక్షురాలు ఈ. శశికళ, మాసు ల సత్యయ్యా, ఇలిట ము ఏల్లస్వర్, కిష్టయ్య, రాజన్న, కే. వెంకటేశ్, బాలయ్య, పొట్టి బాల్ చంద్రయ్య, మిది గడ్డ రాములు, బాల కిష్టయ్య, ఆంజనేయులు, మరియు గ్రామ వార్డు సభ్యులు నరేశ్, కావాలి సంధ్య వెంకటేశ్, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన దామర్లపల్లి గ్రామస్తులు



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 23) దామర్లపల్లి గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన బస్సు సౌకర్యం కల్పించిన సందర్భంగా, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి, షాబాద్ మండలం దామర్లపల్లి గ్రామానికి చెందిన గుడుపల్లి పెంటరెడ్డి తో కలిసి మినిస్టర్ క్వార్టర్స్‌లోరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామాభివృద్ధికి, ప్రజల అవసరాలకు స్పందిస్తూ ఇలాంటి కీలక నిర్ణయం తీసుకున్న మంత్రిని
దామర్లపల్లి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య : ఎంపీడీవో సరిత



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 23): ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత నాణ్యమైన విద్య అందుతుందని కందుకూరు ఎంపీడీవో బానోతు సరిత విద్యార్థులకు సూచించారు. కందుకూరు మండలం కొత్తగూడ రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం తల్లిదండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉపాధ్యాయుల గౌరవం, తల్లిదండ్రుల గౌరవం నిలబెట్టాలని కోరారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ మంగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరారు. మా కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయన్నారు. కళాశాలలో ఉన్న డిజిటల్ తరగతులు ప్రయోగశాలలు ఆట వస్తువులను ఉపయోగించే తీరును తల్లిదండ్రులకు వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు వచ్చాయి అన్నారు. వచ్చే నెలలో జరగబోవు ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులకు విద్యార్థులచే పాదాభివందనం చేయించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివాదాల్లో నజరీన్ గ్రామర్ హైస్కూల్

**మొదటిపేజీ తరువాయి...**

విద్యార్థులను కొందరు ప్రైవేటు వ్యక్తులు 'పాఠశాలకు సెలవు ప్రకటించాం' అంటూ తిరిగి పంపించడంతో తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన ఏర్పడింది. పదవ తరగతి పరీక్షలకు కేవలం నెలరోజుల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో, ఈ పరిస్థితులు తమ పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్డు సభ్యుల వివాదాల కారణంగా విద్యార్థులు నష్టపోకుండా విద్యాశాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంతటి కీలక పరిస్థితి నెలకొన్నప్పటికీ సంబంధిత ఎంఈఓ శంకరయ్య స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

★ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు చర్యలు

★ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 23):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ . జిల్లాలోని కోడంగల్, తాండూర్, పరిగి, వికారాబాద్ మున్సిపాలిటీ లలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని శుక్రవారం ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు. ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితా మ్యాపింగ్ చేసి ప్రచురించడం జరిగిందని తెలిపారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఒక రౌండ్ పరిశీలించినట్లు తెలిపారు.ఆర్.ఓ ఏ.ఆర్.ఓ ల ను గుర్తించడం జరిగిందని తెలిపారు..పోలింగ్ నిర్వహణకు సరిపడా సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు.బ్యాలెట్ బాక్స్ లు సిద్ధంగా ఉన్నట్లు,పోలింగ్ కేంద్రాల్లోవెబ్ క్యాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు.కౌంటింగ్ నిర్వహణకు భవనాలను పరిశీలించినట్లు తెలిపారు.జోనల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్,ఎస్.ఎస్.టి బృందాల కు మెజిస్టీ రీయల్ అధికారాలు కల్పించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్ , తాండూర్, పరిగి ,కోడంగల్, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామభివృద్ధికి నిరంతరం కృషి..

★ సర్పంచ్ సివి బాలు నాయక్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 23):**గ్రామబివృద్ధికి నిరంతం కృషి చేస్తామని సర్పంచ్ సివి బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో మూత్రశాల, వంటగది కొరకు భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గత కొన్ని రోజులుగా విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారని గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీ చంద్రశేఖర్, టిఏ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి మైమున బేగం, ప్రధానోపాధ్యాయులు అన్వర్, ఉపాధ్యాయుడు శివ, ఉప సర్పంచ్ వెంకట్, వార్డ్ సభ్యులు డాక్య రమేష్, రెడ్యానాయక్ గోపాల్, అనిల్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ రాకముందే...
# ప్రచారం షురూ...!



**మొదటిపేజీ తరువాయి...**

బిజీగా గడుపుతున్నారు.

**16, 18 వార్డుల్లో హోరెత్తిన ప్రచారం..**

జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు, 126 వార్డులు ఉండగా చేవెళ్ల మున్సిపాలిటీలోని 16,18 వార్డులో శుక్రవారం ప్రచారం షురూ చేశారు. 16 వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న దేవర సమతా వెంకట్‌రెడ్డి, 18 వార్డు నుంచి పోటీలో ఉంటున్న మంగలి కళ్యాణి యాదగిరి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. డీజే సౌండ్, బాండ్ మధ్య ఊరేగింపుగా వెళ్లి ప్రచారం చేశారు.



తమను ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

**వలస ఓటర్లకు కాల్స్..**

మున్సిపాలిటీ ఎన్నికల్లో వలస ఓటర్లు కీలకంగా మారనున్నారు. పిల్లల చదువుల కోసం హైదరాబాద్‌లో నివాసముంటున్న వసల ఓటర్లను ఎన్నికల సమయంలో రప్పించేందుకు అశావహులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. ఓటరు జాబితాలో ఎవరవెరూ ఎక్కడెక్కడ ఉన్నారు... వారికి సమీప బంధువులు ఎవరు అంటూ ఆరా తీస్తు వారి ఫోన్ నెంబర్లు తెప్పించుకుని కాల్స్ చేస్తూ మకే ఓటేయాలని కోరుతున్నారు. కొంత మంది ఆశావహులు ఏకంగా తమ మద్దతు దారులను పట్నాలకు పంపించి మరి రహస్య మంతనాలు చేస్తూ ఓట్ల కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మెతుకు ఆనంద్‌కు లీగల్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి...**

ద్వారా పంపించారు. మెతుకు ఆనంద్ ఈ నెల 14,19 తేదీలలో మీడియా సమావేశాలలో నిర్లక్ష్యంగా మాట్లాడుతూ తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటుగా తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విదంగా వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటిసులో పేర్కొన్నారు. శాసన వ్యవస్థ లో అత్యున్నతమైన శాసన సభాపతి పదవిని అవమానించే విదంగా శాసనసభ్యుల అనర్హత అంశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వందల కోట్లు లంచంగా తీసుకున్నారని మెతుకు ఆనంద్ తీవ్ర ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ బద్ధమైన పదవిని అవమానించడమే అని అదేవిధంగా వికారాబాద్ పురపాలక సంఘాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారనే కట్టు కథలు అల్లారని అందులో తెలిపారు. అంతేకాకుండా తనను బుల్లెట్ రాజు అంటూ అవహేళనగా మాట్లాడి వ్యక్తిగతంగా మనసును గాయపరిచారని, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుండి లంచాలు వసూలు చేస్తున్నానని తీవ్ర వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో, రాజకీయ వ్యవస్థలో ఇతరులపై విమర్శలు చేసే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం రాజ్యాంగం కల్పించింది. కానీ నిరాధార ఆరోపణలు చేయడం మాత్రం అత్యున్నత పదవులను అవమానించడం మరియు వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసే ప్రయత్నం అవుతుందని ఇలాంటి చర్యలను సమాజంతో పాటుగా, న్యాయస్థానాలు కూడా సమర్ధించవని అందులో తెలిపారు. భారతీయ న్యాయ సంహిత 2023 లోని సెక్షన్ 499, 500 ల ప్రకారం దురుద్దేశ ఆరోపణలు చేసిన వారు శిక్షార్హులు.అట్టడుగు స్థాయి నుంచి వచ్చి శాసన వ్యవస్థలో అత్యున్నతమైన శాసన సభాపతి హోదాలో ఉంటూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంతో పాటుగా, వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయిస్తున్న తనపై ఇలాంటి అసత్యమైన ఆరోపణలు చేయడం వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమే అని అసత్య ఆరోపణలతో నా మనసును క్షోభ పెట్టినందుకు మెతుకు ఆనంద్10 కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించడంతో పాటుగా ఏడు రోజులలో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని మీడియా ద్వారా బహిరంగంగా క్షమాపణలు తెలుపాలని లేకపోతే న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటామని న్యాయవాదుల ద్వారా (పోస్ట్ లో) లీగల్ నోటీసులను పంపారు. ఈ నోటీసుపై మెతుకు ఆనంద్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి...

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిది..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 23):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం వంటిదని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, సర్పంచ్ చంద్రభూపాల్ రావు అన్నారు. శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓటు హక్కు ఆవశ్యకతను గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి పల్లి సర్పంచ్ నర్సింలు యాదవ్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి, ముజాహిద్ ఉప సర్పంచ్ బొల్లా అరుణ భీమయ్య, వార్డు సభ్యులు బోయిని కృష్ణయ్య, షర్ఫుద్దీన్, పడగల భాస్కర్, దండు బాలరాజ్, చెక్క సర్దార్, కాకి పద్మ వెంకటయ్య, వీరపురం నరసింహులు పాఠశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది




**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 23) :** ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రతి ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మన భారత దేశం ప్రపంచంలో అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు మక్కు ప్రాధ్యానతను ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు. ఓటు హక్కు విలువ మనతో పాటు తోటి వారికి తెలియజేయాలన్నారు. ఓటును తాత్కాలిక ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన భవిష్యతను నిర్ణయించే ఎన్నికల్లో మనందరం బాధ్యతగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి :ఎమ్మెల్యే కాలె యాదయ్య





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) : చేవెళ్ల మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న మంగలి కళ్యాణియాదగిరిలు శుక్రవారం ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ ఎన్నికల్లో 18 కౌన్సిలర్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు.

ప్రచార హోరు

చేవెళ్ల మున్సిపల్‌లోని 18వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మంగలి కళ్యాణియాదగిరి ప్రచారం ప్రారంభించారు. మొదటి రోజు ప్రజలు, వార్డు సభ్యులు బ్రహ్మరథం పట్టారు. గెలుపు తనదైన రీతిలో ప్రచారం మొదలు పెట్టారు. అదేవిధంగా 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న బండారి శైలజాఆగిరెడ్డి ప్రచారం చేపట్టారు. వార్డులో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. వార్డు ప్రజలకు ఏ అవసరం వచ్చిన తాను అండగా ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, సర్పంచుల సంఘం గౌరవ అద్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అత్తెల్లి రవీందర్‌రెడ్డి, నాయకులు రాముగౌడ్, పొట్ట దయాకర్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు అన్నీ కల్పిస్తాం : కిచ్చెన్న



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): ఫ్యూచర్ సిటీ, ఈసిటీ రాకతో శరవేగంగా తుక్కుగూడ, మంకాల్ డివిజన్లు అభివృద్ధి చెందుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ కార్యాయలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ఓఆర్ఆర్ అందుబాటులో ఉండటం వల్ల విల్లాలు, నివాస సముదాయాలు విపరీతంగా పెరిగాయని అందుకు తగ్గట్లు మౌలిక వసతుల ఏర్పాటుకు స్థానిక నాయకులు కృషి చేయాల సూచించారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి: లక్ష్మారెడ్డి

డివిజన్ల వారీగా రిజర్వేషన్లు ఏమొచ్చినా నిలబడే అభ్యర్థులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉండాలని కిచ్చెన్నగారు తెలిపారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకత్వం పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ సహా అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని లక్ష్మారెడ్డి తెలిపారు.

విపక్షాల రాద్ధాంతం తిప్పికొట్టండి– సోషల్ మీడియా వారియర్స్ కు రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా ఒక్కటై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. వారి కుట్రలు, ఎన్నికల ఎత్తుగడలను చిత్తు చేయాలని సోషల్ మీడియా వారియర్స్ కు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై దృష్టి సారించాలి

## జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన జోనల్ కమిషనర్ చంద్రకళ




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 23):జల్ పల్లి సమస్యలపై దృష్టి సారించి, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు, అధికారులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ అధ్యక్షతన వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికారుల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు విధుల పట్ల అలసత్వం చేయకుండా, పనులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ చంద్రకళ మాట్లాడుతూ. రెవెన్యూ విభాగంలో... రోజువారి పన్ను వసూళ్లకు బిల్ కలెక్టర్లకు లక్ష్యాలు కేటాయించాలని అన్నారు. తక్కువగా అంచనా వేసిన ఆస్తులను సమీక్షించి రికార్డు చేయాలని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో.. డ్రైనేజీ పనులు, వీధి దీపాలు, నీటి సరఫరా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ఎండాకాలం దృష్ట్యా అత్యవసర పనులు త్వరగా పూర్తిచేసి, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో... గత మూడు సంవత్సరాల ఇంటి నిర్మాణాల వివరాలు రెవెన్యూ వారికి అప్పగించాలని, అక్రమ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చి, అనధికార నిర్మాణాలను కూల్చివేయాలన్నారు. శానిటేషన్ విభాగంలో.... రోజువారి చెత్త సేకరణలో తడి-పొడి చెత్త వేరు చేసి, రోడ్డు శుభ్రపరిచే పనులు, డ్రైనేజీ శుభ్రత పనులు పర్యవేక్షించాలన్నారు. మార్కెట్, కంపోస్ట్ యార్డ్ శుభ్రతను కాపాడి, రోడ్డుపై చెత్త వేసే వారిపై జరిమానా విధించి, పోలీస్ కేసు పెట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మెప్మా విభాగంలో ఎస్ హెచ్ జి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు, లోన్లు లబ్ధి పొందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్, ఏఎంసి డి జ్యోతి, బి వినయ్, డిఈ జ్యోతి, ఏఈ జ్యోతి, ఏఈఈ సుధాకర్, స్వప్న, డిఈఈ (ఎస్ డబ్ల్యూఎం) ఇష్రత్ ఆయేషా, ఏఈ వినీత్, సానిటరీ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబా, జూనియర్ అకౌంటెంట్ అబ్దుల్ హకీమ్, మహేష్, ఎస్టాబ్లిష్మెంట్ భాను ప్రసాద్, టీఎంసీ ఇంచార్జ్ శివకుమార్, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి : పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 23) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని గండిపేట్ మండల్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేసిన బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదర్ షాకోట్ డివిజన్ 123 పరిధిలోని పిరంచెరువు, హైదర్ షాకోట్, గంధం గూడా, బైరాగిగూడ గ్రామాలలో నివసిస్తున్న ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని తహసిల్దార్ కోరామని వెల్లడించారు . దీంతోపాటు బైరాగి గూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజా భవనానికి స్థలం కేటాయించాలని కోరామని తెలిపారు . గంధం గూడ గ్రామంలోని శిథిలావస్థకు చేరిన జె ఎన్ యు ఆర్ ఆర్ ఎం ఇండ్లను పునః నిర్మించడానికి కార్యాచరణ చేస్తున్నామని పేర్కొన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు అందజేసిన ఇందిరమ్మ ఇండ్లు నేడు శిథిలావస్థకు చేరాయి. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఆ ఇండ్లకు మరమ్మత్తులు చేయకపోవడం వలన నేడు అవి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వలన. పేద ప్రజలకు మంచి రోజులు వచ్చాయని . కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ప్రాంతంలోనే నూతనంగా నిర్మాణాలు చేపట్టి. అందులో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అందజేస్తామని ఉద్ఘాటించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భోగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నోబుల్ హైస్కూల్‌లో ఘనంగా వసంతపంచమి వేడుకలు



- చదువుల తల్లి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు
- చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులు



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 23):కందుకూరు మండల కేంద్రంలోని నోబుల్ హై స్కూల్ లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చదువుల తల్లి సరస్వతి అమ్మవారి విగ్రహానికి అభిషేకం,కుమార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరు కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందానికి వసంతపంచమి శుభాకాంక్షలు తెలిపారు. సరస్వతి అమ్మవారి దీవెలను విద్యార్థులపై ఉండాలని, సకల విద్యాస్వరూపిణి, పరాశక్తి జ్ఞాన ప్రధాయిని సరస్వతి ఆమ్మవారి కరుణాకటాక్షాలు లభించాలని కోరుకున్నారు. చిన్నారులతో తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ పి. శంకరయ్య
- ప్రభుత్వ ఐటీఐ ఆల్వాల్‌లో లేటరల్ ఎంట్రీ ద్వారా పాలిటెక్నిక్ ప్రవేశాలు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 23):** ప్రభుత్వ ఐటీఐ ఆల్వాల్‌లో లేటరల్ ఎంట్రీ విధానంలో పాలిటెక్నిక్ కళాశాలల రెండవ సంవత్సరం డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం బ్రిడ్జి కోర్సుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ అల్వాల్ ప్రిన్సిపాల్/కన్వీనర్ పి. శంకరయ్య ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం డిప్లొమా కోర్సుల్లో చేరాలంటే అభ్యర్థులు తప్పనిసరిగా రెండేళ్ల ఐటీఐ (ఎన్‌సీవీటీ) కోర్సును పూర్తి చేసి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఐటీఐ (ఎన్‌సీవీటీ)లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఈ బ్రిడ్జి కోర్సుకు అర్హులని తెలిపారు. ఈ ప్రవేశాల కోసం అభ్యర్థులు ఫిబ్రవరి 21-02-2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, బ్రిడ్జి కోర్సుకు సంబంధించిన ప్రవేశ పరీక్షను మార్చి 12-03-2026 న ప్రభుత్వ ఐటీఐ ఆల్వాల్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9866291516 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ పి. శంకరయ్య సూచించారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి




**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 23):** కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ధైర్యం, స్వాతంత్ర్య సాధన కోసం ఎనలేని పోరాటం చేసిన యోధుడని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకోవాలని, భారత దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ఎల్లవేళల ముందుండాలన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అదే విధంగా పాఠశాలలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి చిన్నారులతో అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి

ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో ఘన నివాళులు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 23):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్కోల్ గ్రామంలో ఎల్లంపేట మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, స్వాతంత్ర సంగ్రామంలో 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను స్థాపించి, అలుపెరగని పోరాటంతో దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ధీశాలి, మహనుభావుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. "నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వతంత్రం ఇస్తాను" అనే నినాదం భారతీయులలో దేశభక్తి స్ఫూర్తిని నింపిందన్నారు.దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా భావించిన నేతాజీ నేటి యువతకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎల్లంపేట జగన్ గౌడ్, నాయకులు సిహెచ్. రవీందర్, సిహెచ్. సత్యనారాయణ, నాగేష్, శ్రీనివాస్ గౌడ్, చుక్క సత్యనారాయణ, బండెల స్వామి, మహేందర్ యాదవ్, భాస్కర్ తదితరులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్రజాస్వామ్య బలానికి పునాది ఓటు

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 23):** చైతన్యవంతమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు హక్కు అత్యంత కీలకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25న నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధిక గుప్తా, అదనపు కలెక్టర్(రెవెన్యూ) విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ప్రతి ఎన్నికలో తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగంతోనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. అనంతరం సిబ్బందిచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీ, క్యారమ్స్, చెస్, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం







అనంతరం జిల్లా అధికారులు, సిబ్బంది కలిసి "నా దేశం నా ఓటు" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి, ఓటు వినియోగం ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు.

# గ్రామ సభ తీర్మాణం లేకుండా... బుర్జును కుల్చీన వారిపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసిన గ్రామస్థులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 23): పురాతనమైన బుర్జును గ్రామ సభ తీర్మాణం లేకుండా కుల్చీన వారిపై చర్యలు తీసుకోవాలంటు శుక్రవారం పెద్దేముల్ మండల నాగులపల్లి గ్రామస్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు నాగులపల్లి మాజీ సర్పంచ్ భర్త మట్ట శ్రీనివాస్‌తో పాటు గ్రామ ప్రజలు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. గ్రామ పంచాయతి వెనుకాల ఉన్న అతి పురాతనమైన బుర్జును గ్రామ ప్రజలకు, గ్రామ సభ తీర్మాణం లేకుండా గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి తాను అక్రమంగా ఏ కైక తీర్మాణంతో దౌర్జన్యంగా కుల్చదంతో అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని మట్ట శ్రీనివాస్ తెలియచేశారు.వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరిపి , గ్రామానికి గుర్తుగా ఉన్న అతి పురాతమైన బుర్జును అక్రమంగా కుల్చీనందుకు వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మట్ట శ్రీనివాస్‌తో పాటు





కొండల్‌రెడ్డి, బిల్ల పాటి గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, బసంత్‌రెడ్డి, జుట్టు పురుషోత్తం, ఆర్. రాములు, జుట్టు నవీన్, బి. గోవర్ధన్‌రెడ్డి, బి. బందేష్, మల్లప్పతో , ఎం. హన్మంతు, ఎండీ. బందెల్లి, ఎం. గోపాల్, నర్సిములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారంలో ఘనంగా శివ స్వాముల పడిపూజ

- మారుమోగిన శివ స్వాముల భజన కీర్తనలు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 23):** పెద్దేముల్ మండల రుద్రారం గ్రామానికి చెందిన కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరక్టర్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పిన్నెముల ఆంజిల్‌రెడ్డి – నాగజ్యోతి స్వగృహంలో శుక్రవారం శివ స్వాముల పడిపూజ అంగరంగ వైభవంగా సాగింది. శివ స్వాముల శరణు గోషలు గ్రామంలో మారుమోగాయి. పెద్దేముల్ మండల రుద్రారం గ్రామానికి చెందిన కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరక్టర్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పిన్నెముల ఆంజిల్‌రెడ్డి – నాగజ్యోతి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన పడిపూజ కార్యక్రమంలో మాల దారణ వేసుకున్న శివ స్వాములు, మాజీ స్వాములు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు పడి పూజ ఘనంగా జరిగింది. పిన్నెముల ఆంజిల్‌రెడ్డి – నాగజ్యోతిల కుమారుడు చెన్నారెడ్డి మాలదారణ వేసుకున్న సందర్భంగా శివ స్వామి పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శివ స్వామిని కీర్తిస్తు స్వాములు భజన కీర్తనలతో శరణు గోషను మార్మోగించారు. పిన్నెముల ఆంజిల్‌రెడ్డి –







నాగజ్యోతిల కుమారుడు చెన్నారెడ్డి కుటుంబ సభ్యులు శివ స్వామికి అభిషేకాలు, పూజలు గురు స్వామితో ప్రత్యేక పూజలు చేయించారు. తాండూరు, పెద్దేముల్, వికారాబాద్‌తో పాటు పలు గ్రామాల నుండి శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని శివ, అయ్యప్ప స్వాముల పాటలు పాడారు. పడి పూజ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులను అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలన్నారు.శివ స్వామి కృపతో అందరు సంతోషంగా ఉండాలన్నారు. పూజ అనంతరం కుటుంబ సభ్యులు పాద సేవ చేసుకోన్నారు. అనంతరం తల్లి తండ్రులకు పాద సేవ చేశారు.

# విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో వ్యాసరచన పోటీలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డాక్టర్ సంగి రమేశ్ ఆదేశాల మేరకు వైస్ ప్రిన్సిపాల్, ఎఖింఅ కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుదీన్‌కి అధ్యక్షతన రాజనీతి శాస్త్ర విభాగము జాతీయ సేవ విభాగాదిపతి డాక్టర్ జహీద బేగం ఆధ్వర్యంలో ఎస్‌విఈఈపి కార్యక్రమాల భాగంగా వ్యాస రచనా పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇంతియాజుదీన్ మాట్లాడుతూ ఎస్‌విఈఈ ప్రధాన లక్ష్యం యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడం, ఓటరు నమోదు ప్రక్రియను తెలియజేయడం, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువను, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమేనని అన్నారు. కళాశాల విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రాముఖ్యతపై చైతన్యం కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహించబడినవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జహీద బేగం మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యతను వివరించారు. భారతదేశంలో స్వతంత్ర ప్రతిపత్తి గల ఎలక్షన్ కమిషన్ ఉన్నదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫారం 6 ద్వారా ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయవచ్చని విద్యార్థులకు వివరించారు. కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో మొత్తం 35 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారని, విద్యార్థుల వ్యాసాలు ఓటు హక్కు ప్రాధాన్యత, యువత పాత్ర, ప్రజాస్వామ్య బలోపేతం వంటి అంశాలను ప్రతిబింబించాయని, వ్యాసాల మూల్యాంకనం ఆధారంగా రెండు మాధ్యమాలలో మొదటి, రెండవ బహుమతులు ప్రకటించామని అన్నారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన మరింత పెరిగిందని, లక్ష్యాలను సాధించడంలో కళాశాల కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. డా బి అంబేద్కర్ మాటలను ఉటంకిస్తూ,ఓటు ప్రజల చేతిలో ఉన్న అతి శక్తివంతమైన ఆయుధమని, ఆ ఓటును అమ్ముకుని బానిసలవుతారా, లేక ఆ ఓటును ధైర్యంగా, స్వేచ్ఛగా వినియోగించి రాజులవుతారా అన్న నిర్ణయం మీ చేతుల్లోనే ఉందని అన్నారు. ఈ ఆయుధాన్ని నేను పూర్తిగా ప్రజల చేతుల్లో పెడుతున్నాను అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం మనుగడ పూర్తిగా ఓటుపైనే ఆధారపడి ఉందని ఆయన స్పష్టం చేశారు.అనంతరం విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన విద్యుత్ శాఖ అధికారులు



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 23) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని హిమగిరి నగర్ కాలనీలో ప్రమాదకరంగా ఇనుప చువ్వల పైన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటుచేసిన పిరంచెరువు విద్యుత్ శాఖ అధికారులు. హిమగిరి నగర్ కాలనీలో లో వోల్టేజ్ సమస్య ఉండడం వలన. స్థానికులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయ డంతో. అత్యవసర పరిస్థితుల్లో ఇనపచ్చువ్వలపై ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. శాశ్వత పరిష్కారం చూపకుండా తూతూ మంత్రంగా పనులు చేపట్టి చేతులు దులుపుకోవడంతో. ఆ ట్రాన్స్ఫార్మర్ కిందకు చిన్న పిల్లలు, పశువులు వెళ్తున్నాయి. ఎప్పుడు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు నిద్రమత్తును వీడి ట్రాన్స్ఫార్మర్ ను వేరొక ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత విలువైనది

### జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో ఓటర్ ప్రతిజ్ఞ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 23):ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జోనల్ కమిషనర్ చంద్రకళ జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో ఓటర్ల ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెట్టడానికి, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడికి ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం : ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 23): ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం తహసీల్దార్ కె.గోపాల్ ఆధ్వర్యంలో ప్రభుత్వం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆర్డివో మాట్లాడుతూ...ఓటు వజ్రాయుధం...అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవసర మన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువ ఎంతో విలువైందన్నారు. అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగరాజు, తహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో సరిత, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అంగన్‌వాడీ

▶▶ సర్పంచ్ మండల కృష్ణ ▶▶ కొత్తూర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 23):అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం చిన్నారుల భవిష్యత్తుకు తొలిమెట్టని సర్పంచ్ మండల కృష్ణ అన్నారు. వసంత పంచమి పురస్కరించుకుని మండలంలోని కొత్తూరు అంగన్వాడీ టీచర్ గోవిందమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ...అంగన్వాడీ కేంద్రాలే పిల్లకు అక్షరాలు నేర్పే తొలిబడి అని, ఇక్కడే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే బలవర్ధకమైన ఆహారం పిల్లల శారీరక ఎదుగులదలకు ఎంతో అవసరమని అన్నారు.గ్రామంలోని చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి కుమార్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఏ.భాస్కర్, ప్రకాష్, ఆనంద్, చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరక్షణ సభలో ప్రతి హిందూవు పాల్గొన్నాలి

### మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): నేడు నిర్వహించబోయే ధర్మ రక్షణ సభకు ప్రతి హిందువు పాల్గొన్నాలని తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధు మోహన్ తెలిపారు. శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సంద ర్భంగా మధుమోహన్ మాట్లాడుతూ... ధర్మ రక్షణ సభ తెలంగాణ రాష్ట్రంలో అక్రమ చొరాబాదుదారులు ఏ విధంగా దేశం సరిహద్దులు దాటి దేశంలోని తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు వస్తున్నారు వారు వచ్చి ఇక్కడ ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డులను సంపాదించుకొని ఇక్కడ రాజకీయాలను ప్రభావితం చేయడమే కాకుండా ఇక్కడ ఉన్నటువంటి హిందువుల వ్యాపారాలు దెబ్బకొట్టడం , హిందూ దేవాలయాల పైన దాడులు చేయడం స్థానికంగా ఉండేందుకు భూములను కబ్జా చేయడం బంగ్లాదేశ్ లోనుంచి ఇక్కడ రప్పిస్తున్న రాజకీయ నాయకులు ఎవరు చేసిన వారిని ప్రజాక్షేత్రంలో నిలబెట్టడమే ధర్మ రక్షణ సభ ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలోని అందర్నీ ఆహ్వానిస్తున్నాం , కేవలం చిరబాటు దారులను కాదు తెలంగాణ రాష్ట్రంలోని దేశ విద్రోక శకలను తరిమికొట్టాలని అన్నారు.

## నార్సింగి లో ఘనంగా పశు సంక్రాంత్రి జాతర

### అందరి చూపులు పోగున్నూరు గేదెలపైనే



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 23) నార్సింగి సర్కిల్ పరిధిలోని నార్సింగి మార్కెట్లో ఆనవాయితీగా వస్తున్న పశు సంక్రాంతి జాతర శుక్రవారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ తర్వాత దశాబ్దాల కాలం నుండి గ్రామీణ సాంప్రదాయాలకు అద్దం పడేలా ఆనవాయితీగా ఈ వేడుకలను నిర్వహిస్తారు. పశు సంక్రాంతి జాతరలో ప్రతి ఒక్కరి చూపులు పొంగనూరు గేదెలపై పడింది. పొట్టిగా చూడముచ్చటగా ఉండే పుంగనూరు జాతి కి చెందిన గేదెలు పశు సంక్రాంతి జాతరలో హడావిడి చేశాయి. ఈ జాతరలో వివిధ జాతులకు చెందిన హర్యానా, రాజస్థాన్,మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వచ్చిన పశువులను అందంగా అలంకరించి ప్రదర్శించారు. వివిధ జాతుల పశువులను చూడడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చి వచ్చారు. పశు సంక్రాంత్రి వేడుకలు చూసి గ్రామీణ సంస్కృతి గుర్తుకు వస్తున్నాయని సందర్శకులు వెల్లడించారు.

## యువతలో దేశభక్తి నింపిన స్ఫూర్తి ప్రధాత సుభాష్ చంద్రబోస్

### ఏబీవీపీ నాయకులు కందడి శ్రీరామ్



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 23): యువతలో దేశభక్తిని నింపిన స్వాతంత్ర్య సమరయోదులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అఖిల భారత విద్యార్థి పరిషత్ నాయకులు కందడి శ్రీరామ్ అన్నారు. నేతాజీ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏబీవీపీ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిల్లీ భానుప్రసాద్,నగర కార్యదర్శి గంగవరం వినయ్‌తో కలిసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ..సుభాష్ చంద్రబోస్ త్యాగపలితమే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ఎలా ఎందరో మహానుభావులు త్యాగఫలితమే మన పీల్చుకుంటున్న గాలి అని గుర్తు చేశారు.నేతాజీ జై హింద్ అనే నినాదంతో దేశంలో దేశభక్తి స్ఫూర్తి నింపి మీ రక్తాన్ని నాకు ఇవ్వండి దేశానికి స్వాతంత్ర్యం తెస్తాను అని ఉత్సాహాన్ని నింపి స్వాతంత్రానికి బాటలు వేశారని తెలిపారు. యువత దేశభక్తితో జాతీయ శక్తితో ముందుకు పోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో చంటి,వినయ్, మణి, మహేష్, విశ్వనాథ్,మణికంఠ, శివ, కిరణ్, ధరణి, నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## మైనార్టీ గురుకుల బాలుర కళాశాలలో ప్రవేశాల ప్రక్రియ కార్యక్రమం



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 23):** వికారాబాద్ పట్టణంలో గల తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం 2026 -2027 కు గాను ప్రవేశముల కొరకు వికారాబాద్ పట్టణంలోని హిమాములు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో కళాశాల అధ్యాపక బృందం ప్రధానాచార్యులు బి సత్యానందం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మరియు ప్రిన్సిపాల్, ఇమామ్ల ద్వారా, తల్లిదండ్రుల ద్వారా,మైనార్టీ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవల గురించి, విద్యాసంస్థలలో ప్రవేశపెట్టిన ఉన్నత చదువులకై JEE/IIT/NEET/ EAPCET/ CLAT/ CA/NDA/ UPSC మొదలగు ఉన్నత చదువు లకై ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని కావున మైనార్టీ సోదరులు తమ విద్యార్థులను మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలో చేర్పించాలని కోరారు. ఆసక్తి గల విద్యార్థులు tgmreistelangan.cgg.gov.in వెబ్సైట్ ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ ప్రవేశ ప్రక్రియ ఫిబ్రవరి 28 తో ముగుస్తుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9440880510 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## అభివృద్ధి అంటూ అక్రమంగా ఇసుక తరలింపు

★ అడ్డుకున్న చంద్రవంచ గ్రామస్తులు
★ కలెక్టర్ ద్వారా అనుమతులు ఉన్నాయన్న తహసీల్దార్ తారా సింగ్
★ ఇసుక తరలిస్తే మా గ్రామానికి మంచినీటి కొరత వస్తుందంటున్న బీఆర్ఎస్ నాయకులు ఉమాశంకర్






**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(జనవరి 23):** చంద్రవంచ గ్రామంలో అక్రమ ఇసుక రవాణాకు వ్యతిరేకంగా గ్రామస్తులు పోరాటం,నిరసన తెలిపారు.శుక్రవారం తాండూరు మండలం చంద్రవంచ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను చంద్రవంచ గ్రామస్తులు అడ్డుకున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇసుక మాఫియా రెచ్చిపోతోందని, దీనివల్ల భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో ఈమా సాయి కన్స్ట్రక్షన్ అక్రమంగా ఇసుక తరలించి డబ్బులు దన్నుకుంటుందని గ్రామస్తులు ఆరోపించారు.తహసీల్దార్ తారాసింగ్ వివరణ... కలెక్టర్ ఆదేశాల మేరకు కోట్ పల్లిలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు చంద్రవంచ గ్రామం నుండి కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక అనుమతులు ఇవ్వడం జరిగిందని తాసిల్దార్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ నాయకులు, గ్రామ యువకులు ఉమా శంకర్ మాట్లాడుతూ.......... అభివృద్ధికి మేము ఎప్పుడూ అడ్డు కాదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూలీలతో ఇసుకను లోడు చేయించాలని ప్రభుత్వ నిబంధనాలలో తుంగలో తొక్కి యంత్రాల ద్వారా ఇసుకను రాత్రి పగళ్ళు తరలిస్తున్నారని ఒక చట్ట పరంగా ఇసుకను తరలించాలని చంద్రవంచ గ్రామ యువకులకు రైతులకు ఉపాధి కల్పించే విధంగా లారీలలో డాక్టర్లలో ఇసుకను నింపేందుకు అనుమతించాలని తాసిల్దార్ ను కోరారు.యంత్రాల ద్వారా ఇసుక తరలిస్తే రైతులకు పంటలకు నీటి నిలువ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ స్మైల్-12లో 106 మంది పిల్లలకు రక్షణ

**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 23):** వికారాబాద్ జిల్లాలో బాలల రక్షణ మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం చేపట్టిన ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా ఎస్పి స్నేహా మెహ్రా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి మొత్తం 106 మంది పిల్లలను రక్షించడం జరిగిందని, ఇందులో 90 మంది బాలురు, 16 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కుటుంబాలకు చెందిన పిల్లలను కూడా ఈ ఆపరేషన్ ద్వారా గుర్తించారని ఇలా రక్షించిన వారిలో బీహార్ నుండి 05, రాజస్థాన్ నుండి 02, ఆంధ్రప్రదేశ్ నుండి 01, పశ్చిమ బెంగాల్ నుండి 01, జార్ఖండ్ నుండి 01 మరియు కర్ణాటక నుండి 01 చొప్పున పిల్లలు ఉన్నారు. వీరిని వారి తల్లిదండ్రుల చెంతకు లేదా సంరక్షణాలయాలకు చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీలు, బేకరీలు, హోటళ్లు మరియు ఇతర వాణిజ్య సముదాయాలలో తనిఖీలు నిర్వహించి, అక్కడ వెట్టిచాకిరి చేస్తున్న పిల్లలకు విముక్తి కల్పించారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమించి పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ హెచ్చరించారు. ఈ క్రమంలో ఇప్పటివరకు బాధ్యులైన యజమానులపై మొత్తం 23 ఎఫ్.ఐ.ఆర్ లను నమోదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తు బడిలోనే ఉందని, వారి బాల్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా పిల్లలు పని చేస్తూ కనిపిస్తే లేదా బాలల హక్కులకు భంగం వాటిల్లే ఘటనలు దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం అందించాలని ప్రజలకు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

★ పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు
★ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
★ 108 మంది లబ్ధిదారులకు ఒక కోటి 8 లక్షల పంపిణీ 12, వేల 528 రూపాయల పంపిణీ చెక్కుల పంపిణీ

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(జనవరి 23):** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.శుక్రవారం తాండూరు మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.మహిళలకు డ్వాక్రా గ్రూపు ద్వారా నిధులు మంజూరు చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టమని అన్నారు.మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కాంగ్రెస్ ప్రభుత్వ అకాంక్ష అన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.ఆడపడుచు పుట్టగానే పురిటిలోనే చంపేవారని అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తెలంగాణ ప్రజా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకము ద్వారా ఒక్క లక్ష 116లు అందిస్తుందని అన్నారు.10 8 మంది లబ్ధిదారులకు ఒక్క కోటి 8 ఎనిమిది లక్షల 12,528 రూపాయలను చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప, సర్పంచులు విజయ్ కుమార్ పటేల్, పండరి, ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, రాము యాదవ్,అధికారులు ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎమ్మార్వో తారా సింగ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.





# రైతులకు వ్యవసాయ పరికరాల సబ్సిడీపై అందజేత

★ మహిళ, చిన్న సన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీ
★ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
★ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జనవరి 23 :-.** ప్రజా ప్రభుత్వ పాలన లో రైతులకు పెద్దపీట వేస్తున్నామని, చిన్న సన్న కారు రైతులకు తో పాటు ఎస్సీ, ఎస్టీ మహిళలకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను అందించడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం తాండూరు మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు వ్యవసాయ పరికరాల సబ్సిడీపై అందజేత రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు చేయడం జరుగుతుంది అన్నారు. దీని ద్వారా చిన్న, సన్నకారు రైతులకు పవర్ టిల్లర్లు, ఇతర యంత్ర పరికరాల కొనుగోలుపై 40% నుంచి 50% వరకు సబ్సిడీ లభిస్తుందన్నారు.ముఖ్యంగా మహిళలు, ఎస్సీ/ఎస్టీ రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తార న్నారు.ఈ పథకం వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించి, ఖర్చులను తగ్గించి, ఉత్పాదకతను పెంచేందుకు పథకం ముఖ్య ఉద్దేశాలు అన్నారు.వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించడం,చిన్న, సన్నకారు రైతులకు యంత్ర పరికరాలు అందుబాటులోకి తేవడం.కూలీల ఖర్చు తగ్గించి, ఉత్పాదకత పెంచడమన్నారు.కస్టమ్ హైరింగ్ సెంటర్లను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు నూట ఇరవై ఏడు మంది లబ్ధిదారులకు 52 లక్షల 50 వేల రూపాయల సబ్సిడీ అందించడం జరిగిందన్నారు.సన్న చిన్న రైతులతోపాటు మహిళలకు ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు.తాండూరు నియోజకవర్గంలో 36 మంది లబ్ధిదారులకు 10 లక్షల 50వేల సబ్సిడీ పై వివిధ వ్యవసాయ యంత్రాలను అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్ జాదవ్, డిసిసిబి వైస్ చైర్మన్ మాజీ రవి గౌడ్, తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప, వికారాబాద్ జిల్లా వ్యవసాయ సబ్సిడీ పరికరాల డీలర్ డి.ఆనంద్,జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, తాండూరు నియోజకవర్గ వ్యవసాయ అధికారులు రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ఓటు హక్కు ఎంతో విలువైనది : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 23): ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారము వికారాబాద్ జిల్లా కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశము నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై అచంచలమైన విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన మరియు శాంతియుతమైన ఎన్నికల గౌరవాన్ని కాపాడతామని మరియు మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, ప్రతి ఎన్నికలలోనూ నిర్భయంగా ఓటు వేస్తామని దీని ద్వారా ప్రతిజ్ఞ చేస్తున్నాము. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని,పంచాయతి నుండి ప్రసిడెంట్ వరకు ఓటు ద్వారానే సాధ్యమవుతుందని, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ రాజేశ్వరి,, సుదీర్ , డి ఆర్ ఓ మంగి లాల్ ,జిల్లా స్వీప్ అధికారి సత్తార్ , ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ , అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# వీబీజీ రామ్‌జీ చట్టంతో పేదలకు, రైతులకు మేలు

- 125రోజులకు పనిదినాలు, రూ.307 ఉపాధి కూలీ
- మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరేస్తాం
- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- ఆలూర్ గేట్ వద్ద ఎక్స్‌ప్రెస్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) : వీబీజీ రామ్‌జీ చట్టంతో పేదలకు, రైతులకు మేలు జరుగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో వీబీజీ రామ్‌జీ చట్టంపై శుక్రవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్‌గౌడ్ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... ఉపాధి హామీ పథకం స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఉందని, కరువు ఏర్పడినప్పుడు ఉపాధి కోసం ఈ చట్టం చేపట్టడం జరిగిందన్నారు. 20 ఉపాధి పథకాలు వచ్చాయని, వాటి విధానం వేరుగా ఉండేవని, 2005లో ఉపాధి హామీ పథకం తెచ్చి రూ.60 కూలీ ఇచ్చేవారని, అందులో సగం మధ్యవర్తులకే వెళ్లేవన్నారు. మధ్యవర్తి లేకుండా నేరుగా కూలీల బ్యాంకు అకౌంట్‌లో డబ్బులు పడేలా మోడీ వీబీజీ రామ్‌జీ చట్టం తీసుకొచ్చారని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రజలకు, గ్రామాలకు లాభం చేకూరుతుందన్నారు.వీబీజీ రామ్‌జీ చట్టం ద్వారా 125 రోజులు పనిదినాలు పెంచి రూ.307 ఇస్తుందని, రాష్ట్రం వాటా 40శాతం పెంచితే కూలీలకు రూ.407లు పెరుగుతుందన్నారు. సర్పంచ్‌లకు అధికారం ఇచ్చేందుకు వీబీజీ రామ్‌జీ చట్టం ఉపయోగపడుతుందన్నారు. గ్రామాలు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందని చెప్పారు.వీబీజీ రామ్‌జీ చట్టం మంచిగా అమలైతే కాంగ్రెస్ ఖాతం అవుతుందనే భయంతో కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ఈ చట్టం ద్వారా రాష్ట్రాలకు నష్టం జరిగితే బీజేపీకే నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రజలు దుష్ప్రచారం, అపోహలు వీడాలని సూచించారు. తెలంగాణకు కేంద్రం నుంచి అధిక నిధులు వస్తున్నాయని, ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉంటుందన్నారు. తెలంగాణకు ఎక్కువ మోతాదులో యూరియా సరఫరా చేస్తుందన్నారు. గాంధీ పేరుతో కాంగ్రెస్ పార్టీ గాంధీ ఆశయాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు.

ఆలూర్ గేట్ వద్ద ఎక్స్‌ప్రెస్ ఆలూర్ గేట్ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సు ఆగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గ్రామస్తులకు తెలిపారు. తాను చేవెళ్ల బస్సు స్టేషన్ నుంచి పరిగి డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులో ఆలూర్ గేట్ వద్దకు వచ్చానని తెలిపారు. ఇకానుంచి ఆలూర్ గేట్ వద్ద అన్ని డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగుతాయని ఎంపీ తెలిపారు. మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరేస్తాం చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేస్తామని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో 18వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉంటారని, బీజేపీకి ప్యానల్ ఉంటుందని చెప్పారు. 18స్థానాలకు 11నుంచి 16 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వెంట ప్రజలు లేరని, బీజేపీ, మోడీపై నమ్మకంతో ఉన్నారని, మోడీ పథకాలకు ప్రజలు ఆకర్శితులుగా ఉన్నారన్నారు. చేవెళ్లలో మున్సిపల్ చైర్మెన్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, శర్వలింగం, ఆంజనేయులుగౌడ్, జయశంకర్‌గౌడ్, ఇంద్రసేనారెడ్డి, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, పత్తి సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, పల్గుట్ట బాలయ్య, తెలుగు శ్రీనివాస్, దుర్గాప్రసాద్, పాగ వెంకటేశ్, జయసింహారెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, అభిషేక్ తదితరులు ఉన్నారు.

# మైసమ్మ గూడాలో పట్టపగలే దారుణం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 23): గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని మైసమ్మ గూడెంలో పట్టపగలే జరిగిన కత్తిపోటు ఘటన తీవ్ర కలకలం రేపింది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదం నేపథ్యంలో బాబాయిని కత్తితో పొడిచిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మైసమ్మ గూడెంకు చెందిన చింత శంకరయ్యకు అతని సోదరుడితో ఆర్థిక లావాదేవీల విషయంలో వివాదం ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు పెద్దమనుషుల పంచాయతీ జరుగుతున్న సమయంలో చింతా రవి అకస్మాత్తుగా కత్తితో దాడి చేసి చింత శంకరయ్యను తీవ్రంగా గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు. ఘటన అనంతరం వెంటనే స్పందించిన స్థానికులు బాధితుడిని చికిత్స నిమిత్తం నారాయణ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ప్రతి నిమిషం నిఘా

- కీసర జెడ్పీహెచ్ఎస్‌లో ఉచిత సీసీటీవీ కెమెరాల ఏర్పాటు
- మిలాన్ గ్రూప్ సేవా కార్యక్రమానికి ప్రశంసలు





కీసర, మేజర్ న్యూస్, (జనవరి 23):ప్రభుత్వ పాఠశాలల్లో భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత, ఎస్ ఐ హరి ప్రసాద్ లు తెలిపారు. కీసర ప్రభుత్వ పాఠశాల భద్రత దృష్ట్యా సిఐ టివి రంగంలో 15 ఏళ్ల అనుభవం కలిగిన మిలాన్ గ్రూప్ సేవాభావంతో ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల ఒక ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేసి ఉచితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కీసర మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు విజయవంతంగా పూర్తయింది. ఈ కెమెరాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగేటి రాంరెడ్డి ఆధ్వర్యంలో కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత, తహశీల్దార్ యాదగిరి రెడ్డి, ఎంఈఓ జమదాగ్ని, అసిస్టెంట్ డిప్యూటీ కమిషనర్ గంగన్న, సబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మిలాన్ గ్రూప్ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా పాఠశాలల్లో భద్రతతో పాటు క్రమశిక్షణ మరింత పెరుగుతుందని, విద్యార్థుల రక్షణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని వక్తలు పేర్కొన్నారు. మిలాన్ గ్రూప్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని వారు కొనియాడారు.

# గాంధీ పేరు తొలగించడం కోట్లాది పేదలకు అవమానం

- ఉపాధి హామీ చట్టం పేరు మార్పు సరికాదు
- కందుకూరులో ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 23):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు మార్చడం కోట్లాది మంది ప్రజలకు అవమానమని టి పీసీసీ కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి బీజేపీ అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కందుకూరు మండల కేంద్రంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి పైన మాజీ జెడ్పీ టీసీ బొక్క జంగారెడ్డి , మహేశ్వర మార్కెటింగ్ చైర్మన్ సబావత్ కృష్ణా నాయక్. మాజీ సొసైటీ చైర్మన్ సరికొండ మల్లేష్ సమక్షంలో కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చురిల్లిపోతున్నాయి . కార్మిక హక్కుల చట్టాలను రద్దు చేశారని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వ హాయంలో అప్పటి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు పైన ఉపాధి హామీ చట్టం తీసుకోవచ్చా రు. కార్మికులు కర్షకుల కోసం ఆ చట్టం ఎంత ఉపయోగపడుతుంది. కేంద్రంలో బీజేపీ అధికారంలోనికి రాకముందు సంవత్సరానికి నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని , చెప్పింది నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ వ్యవస్థకు అప్పజెప్పారని ఆరోపించారు. ఉన్న ఉద్యోగాలు తీసివేసి దేశ కార్మికులను వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు వందరోజుల పనులలో ఆటంకం కలిగిస్తుంది. ఇప్పటికైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు అలాగే ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సరికొండ పాండు, విస్లావత్ శ్రీను నాయక్, మల్లెపల్లి బాలరాజ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, యుగేందర్ గౌడ్, ప్రశాంత్, రాణా ప్రతాప్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఆలేటి ప్రభాకర్ , సరికొండ జగన్, చిర్ర సాయిలు, తల్లోజు వినోద్, కందాడి నరసింహ, అబ్దుల్ ఫయు, బంటారం శ్రీను, నూతనంగా పలు గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికారాబాద్ జిల్లాలోని బీసీ సర్పంచ్‌లకు భారీగా సన్మానం

- ఆర్. కృష్ణయ్య తోపాటు అన్నీ పార్టీల ముఖ్య నేతలు పాల్గొనను న్నారు
- బీసీ నేత రాజ్ కుమార్ వెల్లడి



**తాండూరు ,మేజర్ న్యూస్ (జనవరి 23):** వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ వేదికలో శనివారం నాడు నూతనంగా ఎన్నికైన బీసీ సామాజికవర్గ సర్పంచ్?లకు అభినందనగా సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు బీసీ సంఘము జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జాతీయ స్థాయి బీసీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సదస్సుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, మల్కాజ్?గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మాజీ ఎంపీ వి. హనుమంత రావు, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, ప్రముఖ బీసీ నాయకులు బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, స్వామిగౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించను న్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ సర్పంచ్‌లను గౌరవించుకోవడంతో పాటు, స్థానిక సంస్థల్లో బీసీల ప్రాధాన్యత, పాలనలో వారి పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, హక్కుల పరిరక్షణ అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బీసీ సర్పంచ్?లకు ధైర్యం, దిశానిర్దేశం లభించడంతో పాటు, బీసీ ఐక్యత మరింత బలోపేతం అవుతుందని రాజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి ముఖ్యగా తాండూర్ నుండి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఈ సన్మాన సభను విజయవంతం చేయాలని రాజ్‌కుమార్ కందుకూరి పిలుపునిచ్చారు.

## సంగెంఖుర్దు పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

- పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు
- అర్పించిన సర్పంచ్ సుధాలక్ష్మి





**యాలాల మేజర్ న్యూస్ :(జనవరి 23)**స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శు క్రవారం ఎంపీపీస్ సంగెంఖుర్దు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంగెం సర్పంచ్ సుధాలక్ష్మి ఈ సందర్భంగా పాల్గొని సరస్వతి దేవిని ప్రత్యేకంగా పూజించారు. అనంతరం నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ విద్య అనేది మన జీవితానికి వెలుగు అని తెలిపారు. విద్యార్థులు భక్తిగీతాలు ఆలపించి చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరమేష్ పాఠశాల ఛైర్మన్ నవిత సర్పంచ్ సంగెం సుధాలక్ష్మి ఉప సర్పంచ్ వెంక టేశం లక్ష్మీకాంత్ రావ్,జయశ్రీ టీచర్,అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది.

# హోరాహోరీగా సీఎం కప్ క్రీడా పోటీలు





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 23):** రెండో విడత సీఎం కప్ 2025 పోటీల్లో భాగంగా వికారాబాద్ జిల్లాలో నాలుగు క్లస్టర్లలలో పోటీలు ప్రారంభమైనాయి. వికారాబాద్ జిల్లా పూడూరు, మన్నెగూడ, గోధంగుడా, శివారెడ్డి పెట్ లలో పోటీలు ప్రారంభించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లలో జరిగిన ఈ పోటీలలో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. అతటిక్స్ వాలీబాల్ కోకో కబడ్డీ బాలురు బాలికల విభాగాల మధ్య ఈ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా క్రీడా యువజన సంక్షేమ అధికారి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ... మత్తు వదలండి మైదానాలకు కదలండి అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా వికారాబాద్ జిల్లా నుంచి దాదాపు 8,000 మంది క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని జిల్లాలో నాలుగు క్లస్టర్లలో పోటీలు జరు గాగా రేపు మరిన్ని క్లస్టర్లో పోటీలు జరుగుతాయని అదే విధంగా జనవరి 27 28 తేదీలలో అన్ని క్లస్టర్ల లో పోటీలు పూర్తయి 30, 31వ తేదీల్లో అన్ని మండల స్థాయి పోటీల్లో నిర్వహించబోతున్నామని వివరించారు. స్పోర్ట్స్ అథారిటీ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ గారి సహకారంతో, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతంగా పోటీలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు కన్నం మధు, పిఆర్ఓ కాలేరు సురేష్ రాజేష్ పి ఈ టి నరసింహులు తదితరులు పలు జడ్పీ స్కూల్ల హెడ్మాస్టర్లు టీచర్లు పాల్గొన్నారు.

## తాండూరులో ధూమ్ ధామ్‌గా జరిగిన రోడ్డు భద్రత వారోత్సవ ప్రోగ్రాం

- పెద్ద ఎత్తున సాగిన ర్యాలీ.
- రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికడుదాం.
- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే,ఎస్పీ,తదితరులు.





**తాండూరు ,మేజర్ న్యూస్ (జనవరి 23):** తాండూరు పట్టణంలో శుక్రవారం నాడు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు భద్రత వారోత్సవాలు ధూమ్ ధామ్ గా జరిగాయి. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,తాండూరు డిఎస్పి యాదయ్య,టౌన్ సీఐ సంతోష్ కుమార్,రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,డాక్టర్స్ అసోసియేషన్ తరపున డాక్టర్ జయప్రసాద్,తదితరులు పాల్గొన్నారు. తాండూరు లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు నుండి శివాజీ చౌక్, బాలాజీ నగర్ మీదిగా భారీగా అవగాహన ర్యాలీ నిర్వహించి ఆర్య వైశ్య పంక్షన్ హల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ....వాహనదారులు అతి వేగాన్ని నియంత్రించుకోవాలి అని అన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలి అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలను విస్మరించకూడదు అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.....రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక్క వ్యక్తి ప్రాణాలు తీయడమే కాకుండా,ఆ ప్రమాదంతో ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తుంది అని అన్నారు. వారు అన్నీ రకాలుగా చితికిపోతారు అని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 2026లో రోడ్డు ప్రమాదలను తగ్గించడమే ధ్యేయంగా పెట్టుకొని ప్రజల సహకారంతో ముందుకు సాగుతాం అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పోలీస్ లకు సహకరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం

- పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరి....





**పరిగి. మేజర్ న్యూస్ (జనవరి 23).** ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం అని పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరి అన్నారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పరిగి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం, మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల, జడ్పిహెచ?స్ నెంబర్ వన్ పాఠశాలలో 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వరీ మాట్లాడుతూ....ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవా లన్నారు. “నా భారతదేశం–నా ఓటు” “భారతీయ ప్రజాస్వామ్యానికి పౌరుడే కీలకం అన్నారు . ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు. పంచాయతి నుండి దేశ ప్రధాని వరకు ఓటు ద్వారానే సాద్యమవుతుందన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సౌజన్య , డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్ , సీనియర్ అసిస్టెంట్ నరేందర్, ఆర్.ఐ. దివ్య, గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే పెద్ద ఆలోచన

**- సైన్స్ ఫెయిర్‌లో సత్తా చాటిన బాలాపూర్ విద్యార్థి: డి. జయశ్రీ - రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన గుర్రంగూడ లార్డ్స్ స్కూల్ బాలిక**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23): చిన్న వయసులోనే విద్యార్థులకు పెద్ద ఆలోచనలతో సామాజిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ప్రాజెక్ట్ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతకు, పరిశోధనాత్మక ఆలోచనలకు నిదర్శనంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

బడంగ్ పేట్ సర్కిల్ బాలాపూర్ పరిధిలోని గుర్రంగూడలో ఉన్న లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలోని శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ గుర్రంగూడ బ్రాంచ్ విద్యార్థిని డి. జయశ్రీ జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికై జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. స్మార్ట్ క్రేడిల్ బేబీ మానిటరింగ్ సిస్టంకు జాతీయ గుర్తింపు,53వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని.. 202526లో భాగంగా నిర్వహించిన 13వ స్ఫూర్తి, ప్రదర్శన, నిర్మాణాత్మక పోటీలులోపదవ తరగతి చదువుతున్న డి. జయశ్రీ, సైన్స్ ఉపాధ్యాయుడి మార్గదర్శకత్వంలో రూపొందించిన"స్మార్ట్ క్రేడిల్ బేబీ మానిటరింగ్ సిస్టం" ప్రాజెక్ట్ విశేషంగా ఆకట్టుకుందినీ అన్నారు. సుమారు 1700 ప్రాజెక్టుల్లో 35కే అవకాశం ఇన్స్పైర్ అవార్డ్స్ స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ప్రాజెక్టుల్లో పాల్గొనగా, కేవలం 35 ప్రాజెక్టులు మాత్రమే తదుపరి దశకు ఎంపికయ్యాయరానీ తెలిపారు.అందులో గుర్రంగూడ బ్రాంచ్ నుంచి ఒక్క ప్రాజెక్ట్‌గా డి. జయశ్రీ ప్రాజెక్ట్ ఎంపిక కావడం విశేషమన్నారు.జనవరి 7, 8, 9 తేదీల్లో నిజామాబాద్ జిల్లా పాత రాజంపేట..నరసన్నపల్లిలోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోఈ ప్రాజెక్టను డైరెక్ట్‌గా నేషనల్ లెవెల్‌కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ భైర్ల శ్రీనివాస్ రెడ్డి,స్కూల్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత ,డీన్ సతీష్ గౌడ్, విద్యార్థిని డి.జయశ్రీ తో పాటు ఉపాధ్యాయుడు డి.శివకుమార్ ను ఘనంగాఅభినందించారు.అలాగే స్కూల్ ప్రిన్సిపల్ పి. శివాని కూడా ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయుడు, విద్యార్థినిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

# సర్వపక్ష భాగస్వామ్యంతో ధర్మ రక్షణ సభకు ర్యాలీ

**- జాగో భాగ్యనగర్ ఛలో సభను విజయవంతం చేయాలి - బాలాపూర్‌లో ఇంటింటి ప్రచారంతో గణేష్ సేన ర్యాలీ**

బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23): మహేశ్వర నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోనీ బాలాపూర్ డివిజన్‌లో ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న 'జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ' ను విజయవంతం చేయాలని కోరుతూ, నిన్న సాయంత్రం బాలాపూర్ గణేష్ సేన ఆధ్వర్యంలో విస్తృత స్థాయి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి, బాలాపూర్ గ్రామ పెద్దలు, గణేష్ సేన కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. సభ యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, భద్రత, ధర్మ పరిరక్షణ అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో అక్రమ వలసలు, సామాజిక సమస్యలపై వివిధ వర్గాలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. సంబంధిత సమస్యల వల్ల స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ర్యాలీ సందర్భంగా సభకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ,



ప్రజలను పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ సేన కమిటీ సభ్యులు, అఖిల పక్ష నాయకులు, యువకులు, స్థానికులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ నెల 24వ తేదీన బాలాపూర్‌లో జరగనున్న ధర్మ రక్షణ సభ ద్వారా ప్రజా సమస్యలపై చర్చించి, సమాజంలో ఐక్యత, శాంతి, పరస్పర అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ భూములపై ఆగని అక్రమ మట్టి తవ్వకాలు

**- అధికారుల నిర్లక్ష్యమే కారణమా? - అర్ధరాత్రి అక్రమ మట్టి తరలింపు టిప్పర్ లారీని పట్టుకున్న ఎస్ఓటీ పోలీసులు**




షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 23) షాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ భూములపై ఆగని అక్రమ మట్టి తవ్వకాలు కలకలం రేపుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేవెళ్ల జోన్ ఎస్ఓటీ పోలీసులు గురువారం తెల్లవారుజామున ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న ఒక టిప్పర్‌ను పట్టుకున్నారు. షాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి, మరికొంత మంది వ్యక్తులతో కలిసి సిండికేట్‌గా మారి, పోతుగల్ తండా గ్రామ శివార్లలోని ప్రభుత్వ లావాని భూముల్లో జెసిబీల సహాయంతో మట్టి తవ్వకాలు చేపట్టి, షాబాద్ మండల పరిసర గ్రామాలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గత కొన్ని రోజులుగా అర్ధరాత్రి వేళల్లోనే ఈ అక్రమ మట్టి తరలింపు జరుగుతుండటాన్ని గమనించిన ఎస్ఓటీ పోలీసులు, గురువారం తెల్లవారుజామున పోతుగల్ తండా శివారులో కాపుకాచి మట్టి లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (నంబర్: 12 2745)ను పట్టుకున్నారు. టిప్పర్‌ను నడుపుతున్న శ్రీనివాస్ (పోతుగల్ రెవెన్యూ)ను అదుపులోకి తీసుకొని, మట్టి లోడ్‌తో ఉన్న వాహనాన్ని షాబాద్ పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వ భూముల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి, వాటిని విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. టిప్పర్ యజమాని కరుణాకర్ రెడ్డి పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## రావిరాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): శంషాబాద్ జోన్ రావిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొలువైన సరస్వతి దేవిని శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, శ్రీనివాస్ శర్మ సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు లింగం ఆంజనేయులు ముదిరాజు సరస్వతి ఫౌండేషన్ సభ్యులు భాస్కర్ రాజు, ఎరుకల మోహన్ గౌడ్ వసంత పంచమి సందర్భంగా పాఠశాలల్లోని అక్షరాభ్యాసం కోసం వచ్చిన తల్లిదండ్రులు చిన్నారులతో పాఠశాల మైదానం అంతా పండగ వాతావరణం నెలకుంది

## లోకేష్ జన్మదిన సందర్భంగా ఆలయంలో అర్చన



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా తెలంగాణ టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ఆదేశాను సారం శుక్రవారం కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్‌లో నారా లోకేష్ పేరు మీద అర్చన చేయించి 101 కొబ్బరికాయలు కొట్టాము. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యులు సవిందర్ చౌహాన్ ,డిజె శివకుమార్, మురళీధర్, సాయిరాం, చౌట గణేష్, జయేందర్, పరమేష్, మహేష్, వినయ్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ వైస్ ఎంపీపీ, నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) :చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు కావలి చిన్న విష్ణు, పెద్ద విష్ణు, కావలి రాంచంద్రయ్య, నర్సింలు, ప్రభు, బీజేపీ నుంచి సునిగంటి గాంధీలు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేలా పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డా వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్, సీనియర్ నాయకులు కుంచం శివకుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సునిగంటి కుమార్, ఉబ్బడి అనందం, ఆలూర్ నర్సింలు, నాయకులు కర్నె ఆత్మలింగం, పామెన శివకుమార్, సోమేశ్, యూనిస్, ఇస్మాయిల్, రాజు, యూసుప్, రవి, సతీష్, శ్రీపాల్, ఆలూర్ వంశీ, యాదయ్య, వీరేశం, అనిల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**నేడు బాలాపూర్‌లో జరిగే ధర్మ రక్షణ సభను విజయవంతం చేయండి**

**తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 23 ) :నేడు బాలాపూర్ లో జరుగుతున్న జాగో భాగ్యనగర్, చలో బాలాపూర్ ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్మ రక్షణ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిందువులందరూ పెద్ద ఎత్తున్న హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## అంతర్జాతీయ ఓటర్స్ డేను పురస్కరించుకొని ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రతిజ్ఞ కార్యక్రమం



**ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 23):** అంతర్జాతీయ ఓటర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ సాజిదా బేగం, డిటి శ్రీలత కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లందరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా ఉపయోగించుకోవాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది. విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్‌ను కలిసిన మల్కయ్య గౌడ్, హన్మంతు



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(జనవరి 23):** హైదరాబాద్ నాంపల్లిలో జయశంకర్ విద్య భవన్ లో తెలంగాణ ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ ను మల్కయ్య గౌడ్, హన్మంతు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత....ా కొడంగల్ నియోజకవర్గం విద్య పరంగా ముందుకు పోవాలని చదువు పై ఆసక్తి ఉన్నవారికి తన వంతు సహకారం అందిస్తానని సమాజంలో రానించాలంటే విద్య నే ముఖ్యమని ప్రతి ఒక్కరు చదువుకోవాలని దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్ర స్థాయి పోస్టులో ఉన్నానని దీనికి చదువే ప్రధాన కారణమని ఆయన తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.. ఎంపీడీవో ఉషశ్రీ



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 23):** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ఎంపీడీవో ఉషశ్రీ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఓటు హక్కుపై సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ బాలకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటేషన్ ప్రొడక్ట్ ఏజెన్సీని ప్రారంభించిన సీఐ డేవిడ్ విజయ్ కుమార్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 23):** వికారాబాద్ టౌన్‌లో శానిటేషన్ ప్రోడక్ట్ ఏజెన్సీని శుక్రవారం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డేవిడ్ విజయ్ కుమార్ ప్రారంభించారు. వికారాబాద్ పట్టణంలోని అనంత్ రెడ్డి హాస్పిటల్ రోడ్‌లో ఈ ఏజెన్సీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యజమాని శేఖర్, వికారాబాద్ ఫోటోగ్రాఫర్ యూనియన్ ప్రెసిడెంట్ నరసింహులు,సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ వ్యాలీ స్కూల్‌లో ఘనంగ వసంత పంచమి

**పరిగి, మేజర్ న్యూస్ (జనవరి 23):** పరిగి పట్టణంలోని ఇండస్ వ్యాలీ స్కూల్ లో వసంత పంచమి ఈరోజు వసంత పంచమి పురస్కరించుకుని పాఠశాలలో సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణపతి పూజ, హోమము సరస్వతి యజ్ఞం నిర్వహించి పాఠశాలకు కొత్తగా పంపించే పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వహిందూ పరిషత్ నాయకులు రమేష్ మాట్లాడుతూ...సరస్వతి దేవి జన్మదినాన్ని మనము చదువుల తల్లిగా భావించి పిల్లలకు నూతన విద్యను ఆరంభించడానికి అనువైనదిగా పేర్కొంటూ ఈరోజు చాలామంది పిల్లలకు అక్షరాభ్యాసాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. చదువు అనేది వ్యక్తి యొక్క దశ దిశ మార్చే శక్తి కలిగినటువంటిదని పేర్కొన్నారు. పిల్లలకు జ్ఞానం ఇచ్చినట్టయితే వారు ముందు భవిష్యత్తులో సమాజంలో ఎంతో గౌరవప్రదంగా మరియు అత్యున్నత స్థాయిలో ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు . ఈరోజు కార్యక్రమాలకి విచ్చేసిన అందరూ పిల్లలు కూడా




ధన్యులు గా భావించాలి అని వారు పేర్కొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీరేశం, నరసింహారెడ్డి, రాఘవేందర్, ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ గ్రామాలకు చెందిన చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# వసంత పంచమి అంటే చదువుల తల్లి పండగ

★ ధారూర్ సర్పంచ్ ప్రమీల చిన్నయ్య గౌడ్





**ధారూర్,మేజర్ న్యూస్ (జనవరి 23):** వసంత పంచమి అంటే చదువుల తల్లి పండగ రోజు అని ధారూర్ సర్పంచ్ ప్రమిాల చిన్నయ్య గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ భారతి విద్యా మందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.విద్యార్థులకు పలక బలపం పట్టించి అక్షరాభ్యాసం నేర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం మాఘ మాసంలోని శుక్ల పక్ష ఐదవ రోజున వసంత పంచమి పవిత్ర పండుగను జరుపుకుంటారని అన్నారు.ఈ రోజు విద్య,జ్ఞానం, వాక్చాతుర్యం, విచక్షణకు అధిష్టాన దేవతగా పరిగణించబడే సరస్వతి దేవి అభివ్యక్తితో ముడిపడి ఉందని నమ్ముతారని మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున ఇంట్లో క్రమం తప్పకుండా సరస్వతి పూజ చేయడం వల్ల జ్ఞానం పెరుగుతుందన్నారు.మానసిక స్పష్టత వస్తుందన్నారు. అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు యాదయ్య ఆచారి మాట్లాడుతూ..... ఈరోజు సరస్వతీ మాతను పూజించడం ద్వారా చదువులో ఏకాగ్రత పెరుగుతుందన్నారు.అందుకే,వసంత పంచమి నాడు గృహ పూజ ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుందన్నారు.పంచాంగం ప్రకారం 2026 సంవత్సరంలో, పంచమి తిథి జనవరి 23వ తేదీ తెల్లవారుజామున 02:28 గంటలకు ప్రారంభమై జనవరి 24వ తేదీ తెల్లవారుజామున 01:46 గంటల వరకు కొనసాగుతుందన్నారు. అందువల్ల, జనవరి 23వ తేదీ శుక్రవారం వసంత పంచమిని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద పాఠశాలల్లో ఘనంగా వసంత పంచమి

★చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించిన ఉపాధ్యాయులు

★ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు










**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 23):** పెద్దేముల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలల్లో శుక్రవారం వసంత పంచమి పురష్కరించుకోని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులకు పురోహితులచే అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి విషిష్టతను పలువురు తెలియచేశారు. అజ్ఞానమనే చీకటిని తొలగించి , విజ్ఞానమనే వెలుగును ప్రసాదించే ఆ సరస్వతీ దేవి దీవెనలు మీకు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటు వసంత పంచమి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని కరస్పాండెంట్ కే. కురుణాకర్‌రెడ్డి, ప్రిన్సిఫాల్ పి. జయంతి తెలియచేశారు. ఆనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రాధ, వెంకటలక్ష్మి, అప్పనా, నిర్మల, కల్పనా, సునీత,



ఆశోక్, నరేష్‌రెడ్డి, చందనతో పాటు విద్యార్థుల తల్లి తండ్రులు, తదితరులు పాల్గోన్నారు.



# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమము

-శ్రీమతి వెలగపూడి విమలావతి శ్రీ సరస్వతి శిశుమందిర్ షాబాద్





షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 23) విద్యార్థి దేవత అయిన సరస్వతి మాత జన్మించిన రోజు షాబాద్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో శుక్రవారం మాఘశుద్ధ పంచమిని వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షర అభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈరంగారి రమేష్ పాఠశాల కార్యదర్శి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశిష్ట ముఖ్య అతిథులుగా 108 శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి శ్రీ కోటిలింగేశ్వర బిల్వ మఠం తంగడపల్లి వారు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వసంత పంచమి విశిష్టతను గురించి తెలుపుతూ, గురువులకు విశిష్టమైన స్థానం వేదాల్లో కల్పించారు. గురువు విశిష్టతను తెలుపుతూ తల్లితండ్రుల గురించి,దేశభక్తి గురించి, సాంప్రదాయ,క్రమశిక్షణ గురించి ఇవన్నీ మన పిల్లలకు రావాలనుకుంటే మీ పిల్లలను శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారంపూరి వీరయ్య మాట్లాడుతూ... చిన్నారుల్లో గ్రహణశక్తి, మేధాశక్తి,జ్ఞాపకశక్తి కలిగి మంచి విద్యావంతులు అవుతారని అందుకని వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం ప్రారంభించారు. వసంత పంచమి రోజున అడ్మిషన్ చేయించిన వారికి ప్రవేశ శుల్కం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు హరిశంకర్,కోశాధికారి యాదవ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ అక్షరాభ్యాసం చేయించిన చిన్నారుల సంఖ్య 35 అందులో కొంతమంది చిన్నారులను అడ్మిషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిన్‌గుర్తిలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం...

- ముఖ్య అతిథిగా హజరుకానున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- గ్రామ సర్పంచ్ మడపతి చరణ్

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 23):తాండూరు మండల పరిధిలోని జిన్ గుర్తి నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం నేడు జరుగునున్నట్లు గ్రామ సర్పంచ్ మడ పతి చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హజరవుతారని ఆయన తెలిపారు.

## మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) :ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న 5వాహనాలను ఎస్‌వోటి పోలీసులు సీజ్ చేసి చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... కందవాడ గ్రామ రెవెన్యూలోని ప్రభుత్వ భూమిలో గత కొన్ని రోజులుగా మట్టిని తరలిస్తున్న విషయం ఎస్‌వోటి పోలీసులకు సమాచారం అందింది. గురువారం రాత్రి చేవెళ్ల పోలీసుల సహకారంతో మట్టిని తరలిస్తున్న ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ ఖాళీగా ఉన్న రెండు లారీలు, మట్టి నింపిన రెండు లారీలు, మట్టితో ఉన్న హిటాచీ వాహనాన్ని సీజ్ చేసి 6మందిని అదుపులోకి తీసుకుని చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సంస్కృతి స్కూల్లో పరాక్రమ్ దివస్, వసంత పంచమి వేడుకలు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జనవరి 23):చేవెళ్ల మున్సి పల్ పామెన వార్డులోని సం స్కృతి స్కూల్‌లో శుక్ర వారం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పురస్క రించుకుని పరాక్రమ్ దివస్ ను ఘనంగా నిర్వహించి ఆయన దేశభక్తి, నాయకత్వ గుణాలు విద్యార్థులకు ఆదర్శమని డైరెక్టర్లు శశిపాల్ రెడ్డి, నర్సింలు గౌడ్, దేవర రఘు రెడ్డి తెలిపారు. వసంత పంచమి సందర్భంగా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్య ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## షాబాద్ బాయ్స్ ఉన్నత పాఠశాల లో ఘనంగా వసంత పంచమి వేడుకలు




షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 23)షాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠ శాలలో విద్యార్థు లకు ఘనంగా క్రీడా పోటీలు ప్రారంభిచడం జరిగింది. అంతకు ముందు పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు బాలరాజ్ ఆధ్వర్యంలో వసంత పంచమి,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. విద్యార్థులకు వసంత పంచమి ప్రాముఖ్యత ను వివరించారు. తదుపరి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, పీడీ సత్యనారాయణ, సుశీల టీచర్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుభాష్ రెడ్డి, వెంకటరమణ, శ్రీధర్, రాంచేందర్, గోపాల్, టీచర్లు నిర్మల, సుగుణ, సుశీల, సునీత,స్వరూప రాణి అందరు పాల్గొన్నారు.

## నాడు వ్యవసాయం.... నేడు టెస్లా యాజమాని

-దక్షిణ తెలంగాణలోనే మొదటి టెస్లా యాజమాని శ్రీకాంత్‌రెడ్డి




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) :చేవెళ్ల వాస్తవ్యులు గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి తెలంగాణతో పాటు దక్షిణ భారతదేశంలోనే మొదటి టెస్లా మోడల్ వై లాంగ్ రేంజ్ కారును కొనుగోలు చేసి టెస్లా యాజమానిగా చరిత్ర సృష్టించారు. శుక్రవారం కాళీమందిర్ ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి టెస్లా కారుకు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణకు మొదటి టెస్లా కారు తాను కొనుగోలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనకు వాహనాలపై ఎంతో ప్రేమ ఉంటుందని తెలిపారు. కాలుష్యం అరికట్టేందుకు ఎలక్ట్రిక్ వాహనం కొనుగోలు చేసినట్లు చెప్పారు. నేటి యువతకు ఈ టెస్లా కారు గొప్ప ప్రేరణగా నిలుస్తుందన్నారు. లక్ష్యం, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే అనుకున్నది సాధించవచ్చని శ్రీకాంత్‌రెడ్డి నిరూపించారు. గతంలో హోల్వో ఎక్స్ సీ 40 2022లో తెలంగాణలోనే మొదటి ఈవీ కారు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గరిష్టంగా 650కి.మీ వెళ్తుందన్నారు. వ్యవసాయ కుటుంబంలో నుంచి వచ్చిన తాను టెస్లా కారు కొనుగోలు చేయడం ఆనందంగా ఉందన్నారు. తండ్రి గుడుపల్లి నర్సింహ్మారెడ్డి సహకారంతో ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు. నూతన ఆవిష్కరణలపై ఆయనకు ఉన్న ఆసక్తి, పట్టుదలను పలువురు అభినందించారు. ఆయనతో పాటు రేగడిఘనాపూర్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## బాలాపూర్‌లో ధర్మ రక్షణ సభకు సర్వం సిద్ధం

- హైకోర్టు అనుమతితో పార్టీలకతీతంగా నిర్వహణ
- నేడే ధర్మరక్షణ సభ.. భారీ జనసంద్రం లక్ష్యం
- హిందుత్వం చాటుదాం.. రండి కదలి రండి పిలుపు...




బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23):బాలాపూర్ గణేష్ మహత్యాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా, యావత్ రాష్ట్రందేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా బాలాపూర్‌లో ధర్మ రక్షణ సభ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు వెల్లడించారు. ఈ సభకు భాగ్యనగర్ గణేష్ సమితి, గణేష్ సేన ఆధ్వర్యంలో హైకోర్టు నుంచి అధికారిక అనుమతి లభించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ... బాలాపూర్‌లో ధర్మ పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ సభ చారిత్రాత్మకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సభ నిర్వహణకు అనుమతులు మంజూరు చేసిన హైకోర్టు అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, సిబ్బందికి పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపారు. పోలీసు శాఖ నుంచి వచ్చే అన్ని సూచనలు, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ శాంతియుతంగా సభను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. 24వ తేదీన జరగనున్న ధర్మ రక్షణ సభకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై మద్దతు తెలపాలని శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ భద్రతకు సవాలుగా మారుతున్న అక్రమ రోహింగ్యల చొరబాట్లపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ప్రత్యేక చట్టపరమైన చర్యలతో రోహింగ్యాలను వెనక్కి పంపే ప్రక్రియను ప్రారంభించాలని ఈ సభ ద్వారా డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మొబైల్ టాయిలెట్లు, శుద్ధ తాగునీరు, పులిహోర ప్యాకెట్లు తదితర ఏర్పాట్లు విస్తృతంగా చేస్తున్నామని నిర్వాహకులు వివరించారు. దాదాపు 300 మంది వాలంటీర్లు సభ నిర్వహణలో సేవలందించనున్నారని తెలిపారు. రాకపోకలు, భద్రత, క్రమశిక్షణ పరిరక్షణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సభకు వచ్చే ప్రతి ఒక్కరూ జాతీయ జెండాతో పాటు కాషాయం జెండాను చేతబట్టి తరలివచ్చి, ధర్మ పరిరక్షణకు తమ సంఘీభావాన్ని చాటాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ప్రజల విస్తృత భాగస్వామ్యంతో ఈ ధర్మ రక్షణ సభను విజయవంతం చేసి, దేశానికి స్పష్టమైన సందేశం పంపుదామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు శశిధర్ రెడ్డి, రాఘవరెడ్డి, కోలన్ శంకర్ రెడ్డి, బాలాపూర్ గ్రామ పెద్దలు, గణేష్ సేన సభ్యులు, చిలుకూరు బాలాజీ పండితులు, వేద పండితులతో ముఖ్య అతిథులతో ధర్మ రక్షణ సభ విజయవంతం చేయుటకు ప్రాముఖ్యులు, వక్తులు వస్తున్నారనీ పేర్కొన్నారు.

## వసంత పంచమి వేళ నూతన ఆక్స్‌ఫర్డ్ కోస్కూల్ కార్యాలయ ప్రారంభం





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23):బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని జిల్లెలగూడ 59వ డివిజన్ గాయత్రి నగర్‌లో వసంత పంచమి శుభ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్స్ ఫర్డ్ కో.. స్కూల్ కార్యాలయ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆక్సిఫర్డ్ కో. స్కూల్ ఆహ్వాన మేరకు ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహా రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జై. మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు ప్రభాకర్ రావు, శాంతమూర్తి, కోశాధికారి కే. నాగేశ్వర్ రావు, కార్యవర్గ సభ్యులు వేణు మాధవ్, కిరణ్ కుమార్ , వీర రాజు, వంగ. శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అలాగే ఆక్సి ఫర్డ్ కో.. స్కూల్స్ తెలంగాణ బ్రాంచెస్ రీజినల్ ఇన్‌చార్జ్ సుదీర్ , ప్రిన్సిపల్ సంధ్య, అకాడమిక్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఆక్స్‌ఫర్డ్ కోస్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ విద్యాసంస్థ మరింత అభివృద్ధి చెందాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి





**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 23):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష వారిని గడగడలాడించడమే కాకుండా దేశ ప్రజల మధ్య పరస్పర నమ్మకాన్ని, ఐక్యతను పెంపొందించిన గొప్ప జాతీయ నాయకుడని విద్యార్థులకు వివరించారు. నేతాజీ జైహింద్ నినాదంతో భారతీయులను ఉత్తేజితులను చేశారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశ భక్తిని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న దేశభక్తులను మరవకూడదన్నారు. పాఠశాల విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వేషాధారణతో ఆకట్టుకున్నారు. అదే విధంగా పాఠశాలలో వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి చిన్నారులతో అక్షరభ్యాసంతో పలకలు, నోటుబుక్‌లు అందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కృషి

- కేంద్ర ప్రభుత్వం చెంగిచెర్లకు అర్బన్ ఫారెస్ట్ మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన బి.జె.పి. రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్ ప్రజాపతి



**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జనవరి 23):** వికసిత్ భారత్‌లో భాగంగా పట్టణాల్లో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నగర్ వన్ యోజన' పథకం క్రింద తెలంగాణ రాష్ట్రానికి 2025-26 ఆర్థిక స్సంవత్సరానికి సంబంధించి ఆరు అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు రూ.8.26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని బి.జె.పి. రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్ ప్రజాపతి అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకానున్న అర్బన్ ఫారెస్ట్ లలో ఆదిలాబాద్ జిల్లాలో మావళా, యాపల్ గూడా-2 ప్రాంతాలు, మంచిర్యాల జిల్లాలో క్యాతనపల్లి ఇందారం, చెన్నూరు ప్రాంతాలతోపాటు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలోని ఎల్లంపేట్, చెంగిచెర్ల ప్రాంతాలకు చోటుదక్కడం ఎంతో హర్షనీయమని అన్నారు. వృక్షసంపదకు ప్రాధాన్యత కల్పిస్తూ పర్యావరణ కాలుష్యాని నియంత్రించేందుకు, ప్రజలకు ఆరోగ్యకరమైన ప్రకృతిసహజమైన అటవీ వాతావరణాన్ని కల్పించేందుకు చెంగిచెర్లను కూడ 'నగర్ వన్ యోజన' లో చేర్చడం సంతోషకరమని, చెంగిచెర్ల అర్బన్ ఫారెస్ట్ అందుబాటులోకి వస్తే పిల్లలకు, వాకర్లకు, వృద్ధులకు ప్రతిఒక్కరికి ప్రకృతి ఒడిలో కాసేపు సేదతీరినట్లు ఉంటుందని తెలిపారు.



వసంత పంచమి పురస్కరించుకుని కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎం.డి మధార్ విద్యార్థులకు స్వచ్ఛందంగా పరీక్ష ప్యాడ్స్, లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాలను అందజేశారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.డి నహిమ, కళాశాల ఫ్యాకల్టీలు నర్సింహులు, భాస్కర్, సోమ శేఖర్, యమునా, పుష్ప, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు...

**కీసర,మేజర్ న్యూస్:**

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షర అభ్యాసం

- 250 చిన్నారులకు అక్షర అభ్యాసం....
- ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ వక్త భాస్కర యోగి.....







**పరిగి.మేజర్ న్యూస్ (జనవరి 23).** పరిగి ప్రయాణలోని శ్రీ సరస్వతీ శిశుమందీర్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. 250 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమాన్ని పరిగి ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ టి.పి శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వేద పండితుల చేత వేదమంత్రాలతొ హోమం ప్రారంభించారు. హోమం అనంతరం చిన్నారుల చేత అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ సాహిత్య పరిషత్ ప్రచార కార్యదర్శి ముఖ్య వక్త. డా.పి. భాస్కర యోగి మాట్లాడుతూ.... తెలుగు అక్షరాలు శివుని డమరుకం శబ్దం నుంచి ఉద్భవించాయన్నారు. అందుకే అక్షరాభ్యాసం రోజున ఓం నమశివాయ అని రాయించడం జరుగుతుందన్నారు. చిన్నారుల పేర్లు అర్థం తెలుసుకొని వారి పేర్లు పెట్టండి అని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారులకు చదువు తో పాటు విలువలు ఆచారాలు సాంప్రదాయాలు నేర్పించవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనని తెలియజేశారు. సంస్కృతి సాంప్రదాయాలు విలువలు పెంపొందించే శ్రీ సరస్వతి శిశు మందిర్ లో సదాచారం అనే విషయం ద్వారా పిల్లల్లో విలువలను పెంపొందించే విధంగా ఈ సంస్థలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు పాటల ద్వారా కథల ద్వారా తమ పిల్లలని మంచి నడవడికలో నడిపించవలసిందిగా తల్లిదండ్రుల పైన బాధ్యత ఎంతో ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రాచూరి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సమితి అధ్యక్షులు బ్రహ్మయ్య, పాఠశాల ప్రధానాచార్యులు కె.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి....అక్షరాబ్యాసం






**కీసర,మేజర్ న్యూస్(జనవరి 23):** వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే వారికి విద్యాబుద్ధులు వికసించి భవిష్యత్ లో అమ్మ వారి కృప తో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని నాగారం, రాంపల్లి సెరినిటి పాఠశాలల వ్యవస్థాపకులు నోముల వసంత పేర్కొన్నారు. శుక్రవారం నాగారం సెరినిటీ పాఠశాలో జరిగిన ఉత్సవాలకు విశిష్ట అతిధిగా నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు అయిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల కారెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి లు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి పుణ్య తిథి, శుభప్రదం అని సరస్వతి దేవి పూజ చేయటం, సరస్వతి దేవి మంత్రాలు చదవటం, చదువు కునే పిల్లలు తమ మనసు లోని కోరికలు అమ్మ వారికీ చెప్పు కుంటే అవితప్పకుండా నెరవేరతాయని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో అమ్మ వారి కృపాకటాక్షాలు అందరికి లాభించాలని ఆకాక్షించారు. మాఘమాసంలో వచ్చే వసంత పంచమి వేడుకలును నాగారం సెరినిటి పాఠశాల రాణీరుద్రమ దేవి ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. శ్రీ సుబ్రహ్మణ్యం పంతులు గారి ఆధ్వర్యంలో ముగ్గురు వేదపండితుల మంత్రోచ్చారణ తో, తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం మరియు వేద పండితుల ఆశీర్వచనం కన్నులపండుగగా జరిగాయి. కరెస్పాండంట్ జంగిరెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు సరస్వతి మాత ఈ రోజే జన్మించనదని, అంత పవిత్రమైన ఈ రోజున అక్షరాభ్యసం చాలా విశిష్టత కల్గి ఉండటం వలన చాలా మంది తల్లి దండ్రులు తమ పిల్లలకు, బాసర, వర్గల్, విజయవాడ లాంటి పుణ్య క్షేత్రాలలో చేయిస్తారనీ, అలా అంతదూరం వెళ్ళలేని వారికి అమ్మ వారి ఆశీస్సులు అందజేయాలనే ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించామని తెలిపారు. కార్యక్రమం ను విజయవంతం చేసిన ఉపాధ్యాయులను తల్లి దండ్రులను అభినందించారు.

## కీసర అరుంధతిలో వైభవంగా శ్రీ పంచమి వేడుకలు





**కీసర, మేజర్ న్యూస్,(జనవరి 23):** కీసర అరుంధతి పాఠశాల్లో శ్రీ పంచమి వేడుకలు వైభవంగా జరిగాయి. పాఠశాల కారెస్పాండెంట్ ఇ.దశరథ అద్వర్యంలో జరిగిన వేడుకలను విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సారథ్యంలో కమలపంత్ తల్లవాజుల విచ్చేసి విద్యార్థులకు దేశధర్మం గురించి వివరిస్తూ దేశ నాయకుల అడుగుజాడల్లో నడవాలని సూచిస్తూ స్ఫూర్తిదాయకంగా ఉపన్యాసం ఇచ్చారు. శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులకు అతిధులు పెన్నులు, పెన్సిల్స్, చాకిలెట్స్ అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న, ప్రతిమ్మ, ఉపాధ్యాయ బృందం బిందు, సుకన్య, వర్షిని, సరితా, రామతులసి, సాహిత్య, నిలమ్మ, శివాని, పలువురు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో జాతీయ ఓటర్ల దినోత్సవం

### ఓటర్లకు అవగాహన కల్పించిన డిప్యూటీ కమిషనర్ శైలజ



**మేడిపల్లి, మేజర్ న్యూస్( జనవరి 23):** ఓటు హక్కుపైన,ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రత్యేకంగా జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా " నా భారత్ నా ఓటు" అనే నినాదం తో 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ ఎ. శైలజా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం డి సి శైలజ మాట్లాడుతూ ప్రజలకి ఓటు అనేది వజ్రాయుధమని, ప్రతి ఒక్కరు వారి యొక్క ఓటు హక్కు ను విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తో ఓటర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## మాస్టర్ అథ్లెటిక్స్‌కు విశేష స్పందన

**స్పోర్ట్స్ ప్రోత్సాహకులను సన్మానించిన మర్రి లక్ష్మణ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ అధినేత మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో గత ఇరవై సంవత్సరాలుగా మాస్టర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ తరఫున క్రీడా పోటీలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రీడా కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఇరవై నుంచి ముప్పై జిల్లాల వరకు క్రీడాకారులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరగనున్న మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొనడం విశేషమని అన్నారు. అలాగే మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో మొదటి, రెండో స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు జాతీయ స్థాయిలో పోటీ పడే అవకాశాలు లభించడం మరింత గర్వకారణమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్రీడా పోటీల నిర్వహణకు అనేక మంది వ్యాపారవేత్తలు తమ స్పాన్సర్‌షిప్ ద్వారా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా కూల్ ఎవెరెస్ట్ ఐస్‌క్రీమ్ అధినేత యక్కంటి వెంకటరెడ్డి అందించిన ప్రోత్సాహాన్ని గుర్తించి, మర్రి లక్ష్మణ్ రెడ్డి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆయనను సన్మానించి మెంబర్‌షిప్ షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా యక్కంటి వెంకటరెడ్డి మాట్లాడుతూ, జాతీయ పతాక గౌరవాన్ని, దేశ కీర్తిని ప్రపంచ నలుమూలల చాటే ఇటువంటి క్రీడా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండటం ఎంతో సంతోషకరమని అన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్1లో ఏర్పాటు చేసిన మహానేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఛత్రపతి ధర్మ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర వేణు గోపాల్ ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రేమ కుమార్ మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన త్యాగం అసాధారణ నాయకత్వం భారతదేశానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జై శ్రీ, మూసాపేట కార్పొరేటర్ మహేందర్‌తో పాటు జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలేబోయిన శ్రీనివాస్, గోపి, అనిత గాలి పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



ఖాజాగూడ,మేజర్ న్యూస్ :శుక్రవారం వసంత పంచమి పర్వదినాన శ్రీ గాయత్రి బ్రాహ్మణ ఐక్య వేదిక మణికొండ వారి ఆధ్వర్యంలో శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానం,ఖాజాగూడ నందు మణికొండ మరియు ఖజా గూడ ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులను వారు పరీక్షలలో ఉత్తర్ణులవ్వడానికి సన్నద్ధం చేసే విధంగా సరస్వతి పూజ జరిపించి వేదాశీర్వచనం గావించి వారికి స్టేషనరీ కిట్ అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో శ్రీ షిర్డీ సాయి దేవస్థానం అధ్యక్షులు బొంత వెంకట నరసింహ మూర్తి గారు, శ్రీ గాయత్రి బ్రాహ్మణ ఐక్య వేదిక పాలకమండలి సభ్యులు ముక్తే శ్వరరావు, సుబ్రహ్మణ్యం, శశికిరణ్ , ఫణీంద్ర, రంజిత్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెదేపా పార్టీ జాతీయ కార్యదిర్శ నారా లోకేష్ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఐటి మరియు విద్యా శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ 43వ జన్మదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో తెదేపా సికింద్రాబాద్ శ్రేణులు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూనా, పోల్కంపల్లి అశోక్, పరిటాల విజయకుమార్, కట్ట రాములు, నల్లగుట్ట రాజు, వెంటకస్వామి, మురళి, శషిరేఖ, చందర్ ముదిరాజ్, సరస్వతి, గంగాధర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సిట్ విచారణ పేరిట రాజకీయ వేధింపులు సతీష్ అరోరా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ కల్వకుంట్ల తారక రామారావు ను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేయాలనే ప్రయత్నాలను కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సిట్ విచారణ పేరుతో జరుగుతున్న చర్యలు పూర్తిగా రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని, ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నాయని ఈ సందర్భంగా ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడిపై అసత్య ఆరోపణలతో కేసులు పెట్టడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని భయపెట్టలేరని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో రాజేష్ రాయ్, పాతూరు గోపి, భవాని, మోజేష్ పాల్గొన్నారు.

## న్యూ గాయత్రిలో విజయ స్కూల్ ప్రారంభోత్సవం



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23): మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలో బడంగ్‌పేట్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ గాయత్రి లో విజయ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం వసంత పంచమి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. వసంత పంచమి వంటి పవిత్రమైన రోజున పాఠశాల ప్రారంభం కావడం ఎంతో శుభప్రదమని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థ విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు మంచి సంస్కారాలు అలవడాలని, చిన్నారులందరికీ శ్రీ సరస్వతి మాత ఆశీస్సులు, కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. విజయ స్కూల్ విద్యారంగంలో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మీర్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పీటీఎం ఘన నిర్వహణ

**200 మందికి పైగా తల్లిదండ్రులు... ప్రతి భావంతులైన పూర్వ విద్యార్థులకు సన్మానం**





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23): రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట్ సర్కిల్ మీర్ పేట్ డివిషన్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆదేశాల మేరకు 23012026 శుక్రవారం తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం మెగా పీ టీ ఎం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ యస్. రామకృష్ణ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి దాదాపు 200 మందికి పైగా తల్లిదండ్రులు హాజరై, తమ పిల్లల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, హాజరు, ఫలితాల మెరుగుదలపై తమ అమూల్యమైన సలహాలు, సూచనలు తెలియజేశారు. తల్లిదండ్రుల సూచనలను కళాశాల యాజమాన్యం సానుకూలంగా స్వీకరించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో సీట్లు సాధించిన పూర్వ విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచిన కళాశాల పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలిచిందినీ, కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలు సాధించిన మార్కుల వివరాలు, హాజరు శాతం, విద్యా ప్రగతి తదితర అంశాలను లెక్చరర్స్‌తో నేరుగా చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ మెగా పీటీఎం కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యస్. రామకృష్ణ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లార్డ్స్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23):విద్య, వినయం, విజ్ఞానం లక్ష్యంగా సరస్వతి పూజ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం విద్యకు అధిష్ఠాత్రి అయిన శ్రీ సరస్వతి దేవి ఆరాధనతో వసంత పంచమి వేడుకలను లార్డ్స్ స్కూల్‌లో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా భక్తి, సంస్కృతి, విద్యా పరిమళాలతో అలరారింది. వసంత పంచమి అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో విజ్ఞానం, వినయం, విలువలు నాటే మహత్తర సందర్భమని లార్డ్స్ యజమాన్యం పేర్కొన్నారు. వైస్ చైర్మన్ భైర్ల శ్రీనివాస్ రెడ్డి దంపతులు వసంత పంచమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యా సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, మంచి ఆలోచనలు, సద్గుణాలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానమే భవిష్యత్‌కు బాట వేసేదని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సరస్వతి పూజ, అక్షరాభ్యాసం, శ్లోక పఠనం నిర్వహించి, విద్య పట్ల గౌరవం పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతోఉపయోగపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యే నిజమైన సంపద క్రమశిక్షణతో కూడిన చదువే విజయానికి మార్గం తల్లిదండ్రులుగురువుల సహకారంతోనే విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం అనే అంశాలను స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వసంత పంచమి వేడుకలను విజయవంతం చేశారు. చివరగా విద్యార్థులందరికీ సరస్వతి మాత ఆశీస్సులు లభించి, చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రేఖా సాగర్, డిన్. సతీష్, రామిడి సంతోష్, భానురు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మైసమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు**




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 23):** ఘట్ కేసర్ లోని గట్టు మైసమ్మ మహా జాతర ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల శుభ్రత, భక్తులకు మౌలిక సదుపాయాలు, త్రాగునీరు, విద్యుత్, భద్రత వంటి అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రజల విశ్వాసాలతో ముడిపడి ఉన్న జాతరను విజయవంతంగా నిర్వహించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచ్చేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, డిసిసి మాజీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నారపల్లిలో రిజిస్ట్రేషన్ స్లాట్ల సంఖ్య పెంచాలి

**ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ**



**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జనవరి 23):** మేడ్చల్ జిల్లాలోని నారపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో రోజు వారి స్లాట్లు సరిపోవడం లేదని వాటి సంఖ్య పెంచాలని ఉప్పల్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.... నారపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో రోజుకి 48 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి స్లాట్లు ఉన్నాయని దాని వలన చాల ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే పది రోజుల వరకు స్లాట్స్ దొరకడం లేదన్నారు.ఒకవేలా స్లాట్ దొరికిన ఏదైనా అనివార్య కారణాల వల్ల రిజిస్ట్రేషన్ ఆగిపోతే? ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.రోజు వారి స్లాట్ల సంఖ్య పెంచడంతో పాటు రీ షెడ్యూల్ లాగిన్ సంఖ్య కూడ పెంచి రోజు వారి డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని కోరారు.అలాగే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో సరిపడ ఉద్యోగులు లేకపోవడం కూడ ఆలస్యానికి మరో కారణమని తెలిపారు.వెంటనే సరిపడ ఉద్యోగులను నియామకం చేసుకోని ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.

# సహస్ర దీపాల కాంతిలో అన్నోజిగూడ గాయత్రి దేవి ఆలయ వార్షికోత్సవానికి ఘన ముగింపు

**రుద్ర హవనం, లక్ష ఫలార్చనతో పరవశించిన భక్తజనం**

**ఘట్‌కేసర్ రూరల్, మేజన్ న్యూస్ (జనవరి 23) :** ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి దేవి ఆలయంలో నిర్వహించిన 21వ వార్షికోత్సవ ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన పూజలు, హోమాలు, దీపాల అలంకరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో దేదీప్యమానమైంది. వార్షికోత్సవ ముగింపు సందర్భంగా ఉదయం గాయత్రి దేవి నిత్య పూజ, రుద్ర హవనం, లక్ష ఫలార్చన, పూర్ణాహుతి వంటి పూజా కార్యక్రమాలను వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం వేళ సహస్ర దీపాల అలంకరణతో ప్రత్యేక సేవా పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి



దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టు సభ్యులు నాబోతు సిద్ధి రాములు గుప్తా, చెన్నమనేని వెంకట రావు, జోగినపెల్లి మోహన్ రావు, పానుగంటి నరసింహ రావు, గాలి బిక్షపతి, పోచారం మాజీ ఉపసర్పంచ్ అకిటి బాల్ రెడ్డి,



మాజీ కౌన్సిలర్లు నల్లవెల్లి లక్ష్మీ శేఖర్, సుర్వి సుధాలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్?, నాయకులు అబ్బవతి నరసింహ, నానావత్ జితేందర్ నాయక్, కే.ఎం.రెడ్డి, అల్వాల వెంకటేష్ గౌడ్, రంజిత్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, పాషం లక్ష్మణ్ యాదవ్, కార్తిక్ పంతులు, కౌశిక్ పంతులు, ప్రసాద్, ప్రమోద్, వేణుగోపాల్, రామ్మూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# దేవనూర్ గ్రామపంచాయతీలో అకస్మిక తనిఖీ చేసిన డీఎల్‌పీఓ

**డీఎల్‌పీఓ ప్రవీణ్‌ను సన్మానించిన కిషన్ రావు**

**యాలాల మేజర్ న్యూస్:(జనవరి 23)** మండలం పరిధిలోని దేవనూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డీఎల్?పీఓ ప్రవీణ్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, గ్రామపంచాయతీకి కేటాయించిన ఆర్థిక నిధుల వినియోగంపై సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ నిధులను నిబంధనల ప్రకారం,ప్రజల అవసరాలకు అనుగుణంగా కేటాయించాలన్నారు. అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఎలా వినియోగించాలి అనే అంశంపై పంచాయతీ సిబ్బందితో చర్చించారు.రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా



పారదర్శకత పాటించాలని సూచించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని,ప్రజలకు మేలు చేసే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని డీఎల్?పీఓ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యాలాల ఇంచార్జ్ ఎంపీఓ ఆనంద్ రావు,పంచాయతీ కార్యదర్శి పావని రెడ్డి,కిషన్ రావు యూవ నాయకుడు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చిల అభివృద్ధికి కృషి చేస్తా

**ప్రతి చర్చికి 30 వేల రూపాయల అందజేత**

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 23):**తాండూరు నియోజకవర్గంలోని చర్చిల అభివృద్ధికి,క్రిస్టియన్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు.అందులో భాగంగా గురువారం తాండూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో చర్చిల అభివృద్ధికి ప్రతి గ్రామంలో ఉన్న చర్చిలకు 30 వేల రూపాయల చెక్కులను అందించడం జరిగిందని, ఈ నిధులను చర్చి అభివృద్ధికి ఖర్చు చేయాలని పాస్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పాస్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా కలెక్టర్‌ను కలిసినోట్ బుక్స్, పెన్నులను అందజేసిన అసోసియేట్ ప్రొఫెసర్ డా.పుష్పాంజలి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(జనవరి 23):** వసంత పంచమిని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ప్రభుత్వ మెడికల్ కాలేజ్ డెంటల్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పుష్పాంజలి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు. నూతన సంవత్సర శుభాకంక్షలు తెలియజేయడానికి వచ్చే శాలువలు, పూల బోకేలు తీసుకుని రాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్, పెన్నులు, దుప్పట్లను తీసుకురావాలని కలెక్టర్ ఇచ్చిన పిలుపు మేరకు వసంత పంచమిని పురస్కరించుకుని డాక్టర్ పుష్పాంజలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ ఉన్నారు.

